ఎవరికైనా చెప్పుకో !

- కలెక్టర్‌కు చెప్పుకుంటావా... చెప్పుకో.. పో
- తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఇష్టారాజ్యం
- సిబ్బందికి వంతపాడుతున్న తహసీల్దార్





'మా కార్యాలయం మా ఇష్టం. సిబ్బంది రాకుంటే నన్నేం చేయమంటావు. అడిగేందుకు మీరెవరు? వస్తారు.. రారు.. చర్యల సంగతి నాకు తెలియదు' ఇవీ వట్‌పల్లి తహసీల్దార్ మాటలు.

నవతెలంగాణ వట్ పల్లి

వట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నా పట్టించుకునే వారే లేరు. ఉదయం 10.30 గంటలకు సిబ్బంది విధులు నిర్వహించేందుకు కార్యాలయానికి చేరుకోవాల్సి ఉన్నప్పటికీ 12 గంటలు దాటుతున్నా హాజరు కాకపోవడంతో వివిధ పనులపై చేరుకున్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజూ సిబ్బంది సకాలంలో కార్యాలయానికి హాజరు కాకపోవడంతో ప్రజలు వెనుదిరిగి పోతున్నారు. తహసీల్దార్ తన ఛాంబర్‌లోకి ప్రజలను ఎవ్వరినీ అనుమతించడం లేదని వాపోతున్నారు. వివిధ పనుల మీద వస్తున్న ప్రజలను అటెండర్‌కు చెప్పి తహసీల్దార్ తన ఛాంబర్‌లోకి అనుమతించడం లేదని ఆరోపిస్తున్నారు. మొన్నటి వరకు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్, జూనియర్ అసిస్టెంట్‌తోనే పనులు నెట్టుకొచ్చారు. ఈ నెలలో నూతనంగా తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాధ్యతలు చేపట్టారు. ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు రికార్డ్ అసిస్టెంట్లు, ఇద్దరు అటెండర్లు, ఒక చైన్‌మెన్‌ను కూడా నియమించారు. వీరంతా సకాలంలో కార్యాలయానికి రావాల్సి ఉన్నా ఎవరి ఇష్టమొచ్చిన సమయానికి వారు వస్తున్నా తహసీల్దార్ మాత్రం తప్పుడు చేసిన సిబ్బందిని వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలున్నాయి. తహసీల్దార్ మాత్రం తన గదికే పరిమితమై ఎవ్వరినీ లోనికి అనుమతించడం లేదని ప్రజలు వాపోతున్నారు. డిప్యూటీ తహసీల్దార్, రికార్డు అసిస్టెంట్ కార్యాలయ పనుల మీద ఓటర్ నమోదు కార్యక్రమంపై ఆర్డీవో కార్యాలయానికి వెళ్లినట్లు తెలిసింది. ఆర్ఐని మళ్లీ అందోల్ మండలానికి డిప్యూటేషన్‌పై పంపడంతో ధ్రువీకరణ పత్రాల జారీ, పంచనామా చేపట్టడానికి అవస్థలు తప్పడం లేదు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజల పట్ల తహసీల్దార్ దురుసుగా ప్రవర్తిస్తున్నాని, లేనిపోని సాకులు చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. గొర్రెకల్ గ్రామపంచాయతీ మధిర గ్రామమైన హుస్సేన్‌నగర్‌కు చెందిన బుడ్డయిపల్లి రమేష్ తల్లి మరణించింది. తన తల్లి పేరు మీద ఏపీజీబీలో ఉన్న ఖాతాను క్లోజ్ చేసేందుకు తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రం కావాలని చెప్పారు. దీంతో ధ్రువీకరణ పత్రం కోసం కార్యాలయానికి వస్తే తహసీల్దార్ దురుసుగా ప్రవర్తిస్తూ ఛాంబర్ నుంచి వెళ్లిపోవాలని బెదిరించారని రమేష్ వాపోయాడు. ఎన్ని రోజులు కార్యాలయం చుట్టూ తిరగాలని ప్రశ్నిస్తే కలెక్టర్‌కు చెప్పుకుంటావా...? చెప్పుకో... పో... మా కార్యాలయం మా ఇష్టం.. ఇష్టముంటే వస్తారు... ఇష్టం లేకపోతే రారు.. మా సిబ్బందిపై నేనెందుకు చర్యలు తీసుకోవాలి... ఎవరికైనా చెప్పుకో... ఇక్కడి నుంచి వెళ్లిపో... అంటూ బెదిరించారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. 'ఈ విషయాన్ని నేను నవ తెలంగాణ రిపోర్టర్ దృష్టికి తీసుకెళ్లాను. వెంటనే రిపోర్టర్ తహసీల్దార్‌ను అడిగేందుకు వెళ్తే అతనిపైనా దురుసుగా ప్రవర్తించారు' అని రమేష్ వాపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న వట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిపై, సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి నిరాకరిస్తూ... ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న తహసీల్దార్ తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బీజేపీ హయాంలో ప్రజలపై భారాలు

- కేంద్ర ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

దేశంలో బీజేపీ పాలనలో సామాన్య ప్రజలపై అత్యధిక భారాలు పడుతున్నాయని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య అన్నారు. సిద్దిపేటలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు మంగళవారం ఆయన హాజరై మాట్లాడారు. బీజేపీ పాలనలో సాధారణ మధ్యతరగతి ప్రజలపై ధరల పెరుగుదలతో విపరీతమైన భారం పడుతుందని అన్నారు. మత కలహాలను రెచ్చగొడుతూ ఓటు బ్యాంకు పొందడానికి బిజెపి ప్రయత్నిస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో మారణహోమం జరిగినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వ్యతిరేక విధానాలపై ధరల పెరుగుదల నిరుద్యోగ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముస్లింలు, హిందువులు కలిసి నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘటనను గుర్తు చేశారు. సాయుధ పోరాటం పై పూర్తి అవగాహన లేని బిజెపి మతం పేరుతో మాట్లాడుతుందని అన్నారు. అసైన్డ్ భూములను ప్రజల వద్ద నుండి తీసుకొని అమ్మడానికి పెట్టారని ప్రభుత్వాలను విమర్శించారు. భూమికోసం భుక్తి కోసం పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 7 వరకు ప్రభుత్వ విధానాలపై నిరసన కార్యక్రమాలు ఉంటాయని సెప్టెంబర్ పది నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామని సెప్టెంబర్ 16వ తేదీన సిద్దిపేటలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, దాసరి కళావతి, భాస్కర్,షెట్టిపల్లి సత్తిరెడ్డి,నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి









- రూ.18 వేల వేతనం చెల్లించాలి
- సీఐటీయు జిల్లా కోశాధికారి కె .నర్సమ్మ
- మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నిరసన
- ఆపరేటర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ - మెదక్

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశా యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కంప్యూటర్ ఆపరేటర్ శ్రీశైలంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ మాట్లాడుతూ... ఆశాల సమస్యల పరిష్కారం కొరకు స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వేలను ఆశాలతో చేయించుకొని, పారితోషకం పేరుతో పని భారం మోపుతూ శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. పెండింగ్ పిఆర్సి, ఎండిఎ, లెప్రసీ, ట్రైనింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఆశల పై అధికారుల వేధింపుల ఆపాలని, టార్గెట్ల పేరుతో ఆశాలను మానసికంగా ఇబ్బందుల గురిచేస్తున్న అధికారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పీఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రూ.25 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, రూ.18 వేల ఫిక్స్ డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకులు దేవమ్మ, శోభ, రాజేశ్వరి, సునీత, స్వప్న, సరోజ, రాణి, పెంటమ్మ, పద్మ, దుర్గ, మంజుల పాల్గొన్నారు.

నవతెలంగాణ జహీరాబాద్: వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామీణ వ్యవస్థలో పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు అనేక సేవలు అందించడంలో ఆషాల పాత్ర కీలకంగా ఉందని, అలాగే కరోనా సమయంలో తన ప్రాణాలను పణంగాపెట్టి నిరంతర సేవలందించడంలో వీరి యొక్క పాత్ర ఎంతో విలువైనది, కానీ నేటికీ వీరి యొక్క సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. కరోనా సమయంలో అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్న ఆశ వర్కర్లకి తగిన వేతనం చెల్లించడంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, వీరికి రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పనిభారం తగ్గించాలన్నారు. ఈ విషయాలను ప్రభుత్వానికి తెలియజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు నందమ్మ, శశికళ, శాంతమ్మ, శ్యామల తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ నర్సాపూర్: ఆశ వర్కర్లకు ప్రభుత్వం పారితోషకం రూ.18 వేలకు పెంచాలని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా చేపట్టారు. అనంతరం క్యాప్ కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ గేటుకు అందజేశారు .ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజులు, మాట్లాడుతూ ఆశ వర్కర్లు గత 18 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రోగులకు సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు . ప్రభుత్వ మాత్రం ఆశ వర్కర్ల చేత వెట్టి చాకిరి చేయిస్తూ పారితోషకం మాత్రం నెలకు 9750 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందన్నారు . ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశ వర్కర్లకు నెలకు 18 వేలు పెంచి వేతనం ఇవ్వాలని పారితోషకం లేని పనులను ఆశా వర్కర్ల చేత చేయించవద్దన్నారు . ఆశ వర్కర్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రేణుక ,పద్మ ,లక్ష్మి, శాంతమ్మ ,లావణ్య, శిరీష ,మంజుల, స్వప్న ,సబిత ,సునంద, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జోగిపేట: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఎ కు అందజేశారు.

అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ



జిల్లా విద్యాధికారి కే.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కరోనా సమయంలో విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మందగించాయని, విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని సిద్దిపేట జిల్లా విద్యాధికారి కే శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం హుస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో గుణాత్మక విద్య, సమన విద్య అందించే లక్ష్యం తో ప్రాథమిక తరగతుల్లో ప్రారంభమైన తొలిమెట్టు విజయవంతం అయిందన్నారు. ఈ విద్యా సంవత్సరం ఉన్నత పాఠశాలల్లో ఉన్నతి కార్యాక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. అభ్యసన విషయంలో జాతీయ సగటు కంటే మనం మరింత తక్కువగా ఉండడం కూడా ఆందోళనకరం అన్నారు. ఈ అంశం వివిధ రంగాల పై ప్రభావం ఏర్పరుస్తుందని, ప్రమాదాన్ని ముందే పసిగట్టిన ప్రభుత్వం 6వ తరగతి నుండి 9 వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు ఉన్నతి కార్యక్రమంలో శిక్షణ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారులు టి.దేశి రెడ్డి , ఎం.నర్సింహా రెడ్డి, కె.పావని, బోధించే రిసోర్స్ పర్సన్ లు, పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం ఏకగ్రీవ ఎన్నికకు తీర్మానాలు

- ప్రతిపక్షాలకు డిపాజిట్ గల్లంతు
- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి గెలిపించాలని ఏకగ్రీవ తీర్మానాలు చేస్తామని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ లో సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 8 ఉమ్మడి మండలాల్లో భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులు తీర్మానాలు చేస్తామన్నారు. అదేవిధంగా 177 గ్రామాల్లో గ్రామపంచాయతీ వారిగా వార్డుల వారీగా తీర్మానాలు తీసుకుంటామన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీలో పట్టణాలు వార్డులు నుండి కూడా ముఖ్యమంత్రి గెలుపు కోసం ఏకగ్రీవ తీర్మానాలు తీసుకుంటామన్నారు. ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు దక్కవని వారు పేర్కొన్నారు. దళిత బందుపై ప్రతిపక్షాలు విషప్రచారం చేస్తున్నాయని వారు మండిపడ్డారు. ఈ విషయంలో దళితులు స్పందించాలని మిగతా వారి కూడా దశలవారీగా దళిత బంధు అందిస్తామన్నారు. బీసీ, ఎస్సీ ,మైనార్టీ, సంక్షేమ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తారన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని వారు పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం తో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న మన్నారు. లక్ష మెజార్టీతో గెలిపిస్తామని వారు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో గజ్వేల్ జెడ్పిటిసి మల్లేశం, వర్గల్ జెడ్పిటిసి బాలమల్లు, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం కేసీఆర్ లక్ష్యం





మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి

నవ తెలంగాణ రాయపోల్

మహిళా సాధికారతే లక్ష్యంగా, మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని మెదక్ పార్లమెంటు సభ్యులు, జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం జీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల మహిళ స్వయం సహాయక సంఘాల సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ అభివృద్దే నిజమైన అభివృద్ధి అని, కుటుంబంలో మహిళలు చైతన్యవంతమై అభివృద్ధి చెందితే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు.గతంలో గ్రామాలలో ప్రజలకు ఏ కష్టమొచ్చినా అధిక వడ్డీలకు రుణాలు తెచ్చుకునేవారని, వాటిని తీర్చడానికి అష్ట కష్టాలు పడేవారన్నారు. గతంలో స్వయం సహాయక సంఘాలకు రూ.5 లక్షల వరకు రుణం ఇచ్చేవారని, సీఎం కేసీఆర్ ఆదేశాలతో రూ. 20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నారన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి మరింత సహకారాన్ని అందిస్తామన్నారు. సిద్దిపేటలో కోమటి చెరువు వద్ద డ్రోన్ కెమెరాల ఆవిర్భావత్వానికి వెళ్ళానని,అక్కడ మహిళలు స్టాల్స్ ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు.వివోఏలకు వేతనాలు తక్కువగా ఉన్నాయని గతంలో జరిగిన సమావేశాల్లో తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మంత్రి తన్నీరు హరీశ్ రావుతో కలిసి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.మా విజ్ఞప్తికి సీఎం కేసీఆర్ స్పందించి, వారి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు.వడ్డీ లేని రుణాలకు కూడా త్వరలో విడుదల చేస్తామని,మహిళ సంఘాల మహిళలకు బీమా సౌకర్యం కూడా కల్పించే ప్రయత్నం చేస్తామన్నారు.అలాగే అంగన్వాడీ, ఆశా వర్కర్ ల మాదిరిగా తమకు కూడా గుర్తింపు కార్డులు,డ్రెస్ కోడ్ ఉండాలని వీఓఏ, సీసీలు అడిగారని వాటిని సమకూర్చుతామన్నారు.మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం కెసిఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి,కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్,విద్యాభివృద్ధి కోసం గురుకులాల ఏర్పాటు వంటి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు సుధాకర్, నరేష్ లతో పాటు పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. తెలంగాణ తరహా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేవని,ఎవరు పనిచేస్తున్నారో గుర్తించాలన్నారు. మూడోసారి సీఎం కేసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు మీ ఆశీర్వాదం ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్ రావు, ఆత్మ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ చారి, ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసి చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి, రైతుబంధు మండల అధ్యక్షులు మున్నా, ఎంపీడీవో మున్నాయ్య, ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్, సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్,బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీసీలు, వివోఏలు, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం

నవతెలంగాణ రాయపోల్: ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడం జరుగుతుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విద్యార్థులకు, వికలాంగులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఆర్టీసీని రక్షించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి ఆర్టీసీ బస్సులో ప్రయాణం ఎంతో శ్రేయస్కారమన్నారు. అడ్వకేట్ అశోక్ రెడ్డి సహకారంతో రాయపోల్ మండలంలోని 500 మంది విద్యార్థులకు, వికలాంగులకు ఉచితంగా బస్సు పాసులు అందించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాలలో కూడా బస్సు సౌకర్యంలేని గ్రామాలకు సౌకర్యం కల్పించి ప్రజలకు ఆర్టీసీ సేవలను మరింతంగా వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత బస్సు పాసులను మండల పరిధిలోని విద్యార్థులు, వికలాంగులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విలేజ్ బస్సు అధికారులు జయేందర్ రెడ్డి, విఎస్ రెడ్డి, సిద్ధిరాములు, కృష్ణ, సత్యనారాయణ గౌడ్, ఆర్టీసీ ప్రతినిధి ఆర్ పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యానికి చిరునామా దుబ్బాక



మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమి రెడ్డి

నవ తెలంగాణ- దుబ్బాక

'ఒకప్పుడు దుబ్బాక లో వైద్య సేవలు అంతంతమాత్రంగానే ఉండేవని,చిన్నపాటి చికిత్సలే ఇక్కడ జరిగేవని గుర్తుచేశారు.మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట, కరీంనగర్,హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్ళక తప్పని పరిస్థితులు ఉండేవని, ఎక్స్ రే, స్కానింగ్ లకు సైతం అంతదూరం వెళ్లాల్సి వచ్చేదని' దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం దుబ్బాకలో ఆమె మాట్లాడారు. 'ఉమ్మడి రాష్ట్రంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకి' అన్న భయం కలిగేదని, నేడు ఆ అనుమానమే లేకుండా పోయిందన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ పాలనలో సర్కారు దవాఖాన ల్లోనే మంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.దుబ్బాక పై సీఎం కేసీఆర్ కు ప్రత్యేక దృష్టి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక సహకారంతో దుబ్బాక లో అధునాతన సౌకర్యాలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోవడం జరిగిందన్నారు .పట్టణాలకు పోవాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఆపరేషన్ లు జరుగుతున్నాయని, మెరుగైన వైద్యానికి చిరునామాగా దుబ్బాక పేరు మారుమ్రోగుతుందన్నారు. ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ హేమ రాజ్ సింగ్ అందిస్తున్న సేవలు అభిందనీయమన్నారు.ఆయన కృషి వల్లే దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి కి మంచి పేరు వచ్చిందని కితాబిచ్చారు.నేడు మెరుగైన వైద్యానికి చిరునామా దుబ్బాక అయిందని సగర్వంగా చెప్పవచ్చున్నా రు. సీఎం కేసీఆర్,ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసు కుని ఆసుపత్రికి సరిపడా వైద్యులు,వైద్య సిబ్బంది నియా మకాలకు 71 పోస్టులు మంజూరు చేయడం జరిగిందన్నా రు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దుబ్బాక ఖ్యాతిని పెంచేలా సేవలందిస్తున్న అసుపత్రి సూపరింటెంట్ డా. హేమరాజ్ సింగ్,వైద్యులు,వైద్య సిబ్బంది ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.











ప్రజల పక్షాన నిలబడ్డ నవ తెలంగాణ దినపత్రిక

నవతెలంగాణ- గజ్వేల్

నిత్యం ప్రజల పక్షాన నిలబడి నవ తెలంగాణ దినపత్రిక నిలబడుతోందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో నవ తెలంగాణ దినపత్రిక మన గజ్వేల్, మన కెసిఆర్ అనే ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరుపై ప్రత్యేక కథనాలు అందిస్తూ ముందుకు వెళుతుందన్నారు. అదే స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యేవరకు తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. నవతెలంగాణ దినపత్రిక తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వాటి అమలు తీరుపై ప్రత్యేక సంచిక తీసుకురావడం అభినందిస్తున్నామన్నారు. మంచి మంచి కథనాలు రోజు అందిస్తూ ప్రజల మన్నలు నవతెలంగాణ పొందుతుందన్నారు.

నవతెలంగాణ దినపత్రికకు ప్రజా ఆదరణ

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ దినపత్రికకు ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ప్రజా ఆదరణ పొందుతోందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం ఆయన చాంబర్లో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్‌తో కలిసి నవతెలంగాణ ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తో పాటు నియోజకవర్గంలో స్థానికంగా పనిచేస్తున్న సిబ్బంది చిత్తశుద్ధితో నైతిక విలువలతో పత్రిక ప్రజల్లో తీసుకపోతున్నారని ఇలాంటి సంచికలు మరిన్ని తీసుకురావాలని సమగ్ర సమాచారంతో నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేక సంచికను తీసుకు రావడం మంచి నిర్ణయం అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల విషయంలో ప్రత్యేక కథనం అందరి ఆకర్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ గజ్వేల్ ఇంచార్జి నాయిని యాదగిరి, రిపోర్టర్ చెక్కల రమేష్, ఏ డీవీటి ఇంచార్జి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ములుగులో..

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని నవ తెలంగాణ ప్రత్యేక సంచిక ద్వారా ప్రజలకు అందించడం గొప్ప విషయమని వంటిమామిడి మార్కెట్ చైర్మన్ మహమ్మద్ జాంగిర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. మంగళవారం ములుగులో నవతెలంగాణ ప్రత్యేక సంచికను ఇరువురు వేరువేరుగా ఆవిష్కరించారు. ములుగు మండలంతో పాటు గజ్వేల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను పూర్తి సమాచారంతో ప్రజలకు అందించడం గొప్ప విషయం అన్నారు. రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి కృషిలో భాగంగా కొండ పోచమ్మ జలాశయం తోపాటు మల్లన్న సాగర్ నిర్మించి రైతులకు వరంగా మార్చారన్నారు. ములుగు మండలం పరిశ్రమలు రావడం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వారు తెలిపారు. ములుగు మండలం తో పాటు గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి అని అన్నారు. మూడోసారి కూడా గజ్వేల్ నుండి పోటీ చేయడంతో లక్ష మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నవతెలంగాణ ఇన్చార్జి నాయిని యాదగిరి, రిపోర్టర్లు రమేష్, అశోక్, ఏడీవీటి ఇన్చార్జి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో...

ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజల పక్షాన నవ తెలంగాణ దినపత్రిక నిత్యం నిలబడుతోందని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిని పూర్తి సమాచారంతో ప్రజలకు అందించడం గొప్ప విషయం అన్నారు. నవతెలంగాణ ప్రత్యేక సంచిక ద్వారా అభివృద్ధిని వివరించినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వపరంగా చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రత్యేక సంచిక ద్వారా సమగ్ర సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ రిపోర్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా కష్టాలు



నవ తెలంగాణ - దౌల్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం సబ్సిడీ రూపంలో విత్తనాలు, ఎరువులను రైతులకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం సంకల్పం వ్యవసాధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు యూరియా కోసం రోడ్డెక్కి దుస్థితి ఏర్పడింది. మండలానికి అవసరమున్నంత యూరిన్ దిగుమతి అన్నదాతలు మంగళవారం ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ వద్ద రైతులు యూరియా కోసం లైన్ కట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు అవసరం ఉన్నంత తెప్పియాలని రైతులు ఆవేదన చెందారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడా శాఖ సూపర్డెంట్ జావిద్ అలీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ మైదానంలో 'ఛలో మైదాన్ అవగాహన' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సోషల్ వెల్ఫేర్ డీడీ అఖిలేష్ రెడ్డి హాజరై ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువకులు ప్రతీ రోజు కనీసం అరగంటసేపు వారికి నచ్చిన ఆటలు ఆడాలని, వ్యాయామం చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞను చేయించారు. హాకి, ఫుట్బాల్, రెజ్లింగ్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ రమేష్ కుమార్, యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు, సంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మెన్ 6వ వార్డ్ కౌన్సిలర్ సోహెల్ అలీ, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-మునిపల్లి

గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని మునిపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి అన్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలో రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లింగంపల్లి గ్రామానికి గత నాలుగేండ్ల నుంచి ఎన్ఆర్ఈ జీఎస్ కింద వివిధ అభివృద్ధి పనులకు గాను మరో రూ.40 లక్షలు మంజూరు అయినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయరంజని వెంకటేష్ గౌడ్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఖంరోద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్, లింగంపల్లి గ్రామ ఉప సర్పంచ్ నగేష్, పార్టీ మండలాధ్యక్షులు విజయకుమార్ భారాస పార్టీ లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అప్సర్, పార్టీ నాయకులు ఈశ్వర్, ఖురేష్, ప్రసాద్ సుధాకర్ యాదవ్, మ్యాతరి రాజు తదితరులు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య గణేష్ దీక్షితుల అంత్యక్రియలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి చెందిన బ్రాహ్మణ సమాజం జిల్లా నాయకులు గణేష్ దీక్షితులు అంత్యక్రియలు ఆయన అభిమానులు అశ్రునయనాల మధ్య మంగళవారం జరిగాయి. ఆశ్రిత నాణాల మధ్య జరిగాయి. గణేష్ దీక్షితులు మృతి వార్త నియోజకవర్గంలోని న్యాల్కల్, జహీరాబాద్, ఝరాసంగం మండలాల్లో ఆయన అభిమానులను కలిచివేసింది. అభిమానులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో ఆదర్శనగర్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, రంచోళ్ రాజయోగ్ మఠం పీఠాధిపతి సిద్ధేశ్వర స్వామి, ప్రముఖ వస్త్ర వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి వీరేశం గుప్తా, ప్రముఖ వ్యాపారవేత్తలు మంకల్ తిరుమల్, సంజు సెట్, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ దీక్షితుల మృతి తీరని లోటు : ఎమ్మెల్యే మాణిక్యరావు



గణేష్ దీక్షితుల మృతి తీరని లోటు అని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. టీఎస్ ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్‌లతో కలిసి గణేష్ దీక్షిత్ మహారాజ్ పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళ్లర్పించారు. గణేష్ దీక్షిత్ ఈ జహీరాబాద్ ప్రాంతానికి భీష్మ పితామహుడు లాంటివారన్నారు. వారితోపాటు ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మెన్ విజయకుమార్, రైతు అధ్యక్షుడు తజొద్దిన్, మాజీ పీఏసీ ఎస్ చైర్మెన్ సంజీవ్‌రెడ్డి, నాయకులు కుత్బుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నివాళి..

నిమ్జ్ ఉద్యమంలో ముందుండి పోరాడిన గణేష్ దీక్షితులు మృతి చెందడం బాధాకరమైన విషయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామచంద్ర అన్నారు. జిల్లా కమిటీ నాయకులు గణేష్ దీక్షితులు పార్థివ దేహానికి నివాళ్లర్పించారు. దీక్షిత్ మృతి నిమ్జ్ ఉద్యమానికి రైతులకు తీరని లోట అని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఘనంగా ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానిక అంబేద్కర్ స్టేడియంలో మేజర్ ధ్యానచంద్ జన్మదిన వేడుకలను మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జి.మానయ్య మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. గతంలో ఇక్కడ అన్ని క్రీడా వసతి గృహాలు ఉండేవని, తగిన కోచ్లు ఉండేవారన్నారు. ఈ స్టేడియం నుంచి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారు అయ్యారన్నారు. సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం, 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ కావాలని, తగిన కోచ్‌లను నియమించాలని కోరారు. ఈ సందర్భంగా పిడి మచ్చేందర్, జిమ్నాస్టిక్ కోచ్ దేవికలను మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మానయ్య, విట్టల్ తో పాటు సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే. విట్టల్, శ్రీనివాస్ కులకర్ణి, మచ్చందర్, బ్రహ్మం, నవాబ్, రామకృష్ణ, మలహరి బాబు తదితరులు పాల్గొన్నారు.

సేఫ్టీ పరికరాలు ఇవ్వని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

- మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే.రాజయ్య



నవతెలంగాణ-గుమ్మడిదల

సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే.రాజయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న కెమిప్యాక్ పరిశ్రమలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కార్మికులకు సేఫ్టీ పరికరాలైన షూ, హెల్మెంట్, తదితర సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా ప్రమాదకరంగా పని చేయిస్తున్నారన్నారు. దీంతో సుమారు రెండు ఫ్లోర్ల ఎత్తు నుంచి కిందపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇటీవలే ఇలాంటి ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందాడని.. ఈ విషయమై సంబంధిత పరిశ్రమ బాధ్యులను వివరణ కోరగా.. తమకు ఎలాంటి పట్టింపు లేదని.. అట్టి పనికి కాంట్రాక్టర్ బాధ్యత వహిస్తాడంటూ పొంతనలేని సమాధానాలు చెప్పారన్నారు. నూతనంగా నిర్మిస్తున్న పరిశ్రమల్లో సేఫ్టీ పరికరాలు లేకపోవడంతో.. కార్మికుడు సుమారు రెండు ఫ్లోర్ల ఎత్తు నుంచి పడి ప్రాణాలు కోల్పోయి 24 గంటలు దాటిన పోలీస్ శాఖ అధికారులు ఒక్క పత్రిక ప్రకటనా చేయకపోవడం శోచనీయమన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి.. సేఫ్టీ పరికరాలతో పాటు యాజమాన్యాలకు సూచనలు, సలహాలు అందజేయాలన్నారు.

బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు

బీజేపీలో చేరుతున్నట్టు వస్తున్న వార్తలను ఖండించిన ఆత్మకూరు నాగేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నుంచి బీఆర్ఎస్ టికెట్ ఆశించి.. టికెట్ రానందుకు భంగపడి బీజేపీ నుంచి సీటు ఆశిస్తున్నట్టు వస్తున్న వార్తలను సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ తీవ్రంగా ఖండించారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని.. అవి కేవలం పుకార్లు మాత్రమే అని కొట్టిపారేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆఎర్‌స్‌కు ఏ పార్టీ పోటీ కాదని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించబోతుందని జోష్యం చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృద్ధి దిశలో వెళుతున్నదని.. రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానన్నారు. చివరి వరకు సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సీట్ గురించి ప్రయత్నం కొనసాగిస్తూనే ఉంటానున్నారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు నాయకత్వ మార్పును కోరుకుంటున్నారని, పార్టీ పెద్దల ఆశీస్సులు తనకు ఉన్నాయన్నారు.

కాంగ్రెస్ పార్టీ వస్తేనే కష్టాలు దూరం



నవతెలంగాణ-పుల్కల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే.. ప్రజల కష్టాలు దూరమవుతాయని త్రిష దామోదర్ అన్నారు. 'పల్లె పల్లెకు మీ ఇంటి ఆడబిడ్డ' కార్యక్రమంలో భాగంగా మంగళవారం చౌటకూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆమె పర్యటించారు. మహిళల మంగళహారతులతో, డప్పు వాయిద్యాల మధ్య భారీ ఎత్తున బాణాసంచాలు కాలుస్తూ స్వాగతం పలికారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం దురదృష్టకరమన్నారు. ఆందోల్ నియోజకవర్గాన్ని తన తండ్రి దామోదర్ రాజనర్సింహ అన్ని రకాలుగా అభివృద్ధి చేశారన్నారు. కానీ గత తొమ్మిదేండ్లుగా ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి వచ్చి వేల ఎకరాల భూములను అన్యాక్రాంతంగా కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి నాయకులకు ఆందోల్ నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నత్తి దశరథ్, మహిళా అధ్యక్షురాలు పల్లవి జయరాంరెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు రామస్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షులు గణేష్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు మౌలానా, మండల యూత్ అధ్యక్షులు సుధాకర్, శివంపేట గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, ఎంపీటీసీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో ఇదివరకు మంజూరైన వివిధ శాఖలకు చెందిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.శరత్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడిసి చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో వివిధ శాఖల నుంచి ఇదివరకే జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సంబంధిత పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లిస్తామన్నారు. ఇదివరకే మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీలైన వివిధ వర్గాల వారికి కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి స్థలాలు, స్మశాన వాటిక స్థలాలు, తక్షణమే కేటాయించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన సబ్‌స్టేషన్‌ల నిర్మాణం, నిర్వహణ విద్యుత్ సరఫరాలో అంతరాయం పట్ల ఆ శాఖ అధికారుల పై ఆగ్రహ వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సంగమేశ్వర బసవేశ్వర పథకం పనులపై సంబంధిత శాఖ అధికారులు అలసత్వం వహించడం మంచి పరిణామం కాదని పనులు తక్షణం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే శంకుస్థాపనలు చేసిన పనులను వివిధ దశల్లో ఉన్న పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు ఆలసత్వం వహించకుండా శరవేగంగా పనులు పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకారెడ్డి, నిమ్జ్ అధికారిని రాధాబాయి, డిప్యూటీలు మహమ్మద్ సాబీర్ రమణారెడ్డి మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి డిఈ దీప్చంద్ లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్థానికేతరుల మాటలు నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే మాణిక్యరావు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో స్థానికేతరులు ఏ స్థాయి అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసని.. ఎన్నికల ముందు మరోమారు ప్రజలను మభ్యపెట్టేందుకు లేనిపోని వాగ్దానాలు చేస్తున్నారని.. వారి మాటలు నమ్మి మోస పోవద్దని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. టీఎస్ ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకు మార్‌లతో కలిసి మాట్లాడారు. 70 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జహీరాబాద్‌ను ఏ స్థాయిలో అభివృద్ధి చేశారు.. గత 5 ఏండ్లలో ఏ స్థాయి అభివృద్ధి జరిగిందో ప్రజలు ఒక్కసారి గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల కృషి ఫలితంగా జహీ రాబాద్ నియోజకవర్గంలో సిద్దిపేట్, గజ్వేల్‌కు ధీటుగా అభి వృద్ధి జరుగుతున్నదన్నారు. మతతత్వ పార్టీల నుంచి వచ్చిన వారి వద్ద ఆ భావాలే ఉంటాయని.. పార్టీలు మారినంత మాత్రాన భావాలు మారుతాయా అంటూ ఎద్దేవ చేశారు. గతంలో గీతారెడ్డి కూడా జహీరాబాద్ నియోజకవర్గాన్ని ఏ స్థాయిలో అభివృద్ధి చేశారో అందరికీ తెలుసన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని.. అక్కడ ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందో ప్రజ లు గ్రహించాలన్నారు. కాగా నిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే మరోమారు అవకాశం కల్పించాలన్నారు. కాగా జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు మూడోసారి తనకు టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు నర్సింలు యాదవ్, విజయ్ కుమార్, బాబి, కుతుబుద్దీన్, మోహిజో ద్దీన్, మహమ్మద్ తాజుద్దీన్, నారాయణ పెంటారెడ్డి, రాచయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని నాగన్‌పల్లి గ్రామానికి చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్, బీజేపి కార్యకర్తలు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. ఖేడ్ అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుండడంతో నాయ కులు కలవర పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సాయిలు, పండరి, సీఎ తుకారాం ధన్ రాజ్, పుండప్ప, గాళప్ప,పీరప్ప, గౌతం, సాయిగొండ,అసిఫ్ తదితరులు ఉన్నారు.

కంగ్టిలో రెడ్డి కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి చేసి.. అనంతరం లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోట అంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, కృష్ణముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా?



నవతెలంగాణ-సంగారెడ్డి

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా? అని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఏఎన్ఎంలు బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ.. మొండి వైఖరిని మాత్రం వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం అందరినీ డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్మెంట్ చేస్తామని చెబుతున్నదన్నారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనంతరం ఎలా పెరిగాయన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన కనుక లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎం లందరిని రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా రాత పరీక్ష ద్వారానే పోస్టుల్ని నింపుతామని కూర్చోవడం మూలంగా రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో గత 20 ఏండ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు నష్టపోతారన్నారు. కొత్తగా వచ్చిన విద్యార్థులతో రాత పరీక్షలు వారు పోటీ పడితే.. నష్టపోయే ప్రమాదం ఉన్నదన్నారు. ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని, మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ ఏఎన్ఎంల విషయంలో ఎందుకు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నదన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి..కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలన్నారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవి, సంపూర్ణ, శ్యామల, విజయ, రాధ, జయ, సువర్ణ, రజితతదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సెప్టెంబర్ 8 నుండి 10 వరకు సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. షాహిని జూనియర్ కళాశాలలో మంగళవారం సెమినార్ నిర్వ హించారు. ఈ సందర్భంగా రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు రమ్య చౌహాన్‌లు మాట్లాడుతూ.. కేజీ టు పీజీ ఉచిత విద్య హామీ ఎటుపోయిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫీజుల కోసం తల్లిదండ్రులు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. కళాశాల నడపడానికి యాజమాన్యాలు బయట అప్పులు తీసుకొచ్చి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని.. హాస్టల్ విద్యార్థులకు పెంచిన చార్జీలు అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు సమయానికి స్కాలర్షిప్ ఇవ్వకుంటే విద్యార్థులందరూ ఐక్యమై ఎన్నికల సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ ప్లీనరీ సమావేశంలో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రజనీకాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అమీన్‌పూర్ అభివృద్ధి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని మల్లికార్జున నగర్, ఇక్రిసెట్ కాలనీ లలో 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపడుతూ, ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. వీటితోపాటు ఆయా కాలనీలలో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైనది

నవతెలంగాణ-సంగారెడ్డి

18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని.. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఓటు హక్కును తప్ప నిసరిగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్(స్వీప్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ స్టేడియంలో క్రీడాకారులకు, యువతకు ఈవీఎం, వివీ ప్యాట్ పనితీరు, ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగించుకోవడంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన వారు, అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏండ్లు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క రు వందశాతం ఓటు హక్కును వినియోగించుకుని తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఓటరుగా నమోదు అయిన వారు, అర్హత ఉండి ఓటరుగా నమోదు కాని వారిని చైతన్యపరిచి ఓటరుగా నమోదు చేయించాలన్నారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం- 6, సవరణలు, మార్పులు, చేర్పులకు ఫారం 8, ను వినియోగించుకోవాలన్నారు. ఆయా ఫారాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయన్నారు.స్థానిక బిఎల్ఓ వద్ద లేదా voters.eci.gov.in వెబ్ సైట్ లో లేదా ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా ఫారం-6 నింపి ఓటరుగా నమోదు, ఫారం-8 నింపి సవరణలు చేసుకోవచ్చున్నారు. ఈవీఎం, వీవీ ప్యాట్ మొబైల్ వాహనం ద్వారా ఈవీఎం, వీవీ ప్యాట్‌ల డెమో చేసారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటింగ్ చేయడం, వేసిన ఓటు చెక్ చేసుకో వడంపై మాక్ పోలింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్ రెడ్డి, క్రీడా కారులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వి.చంద్రారెడ్డి
- ముఖ్య అతిథిగా హాజరైన మమత ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడ వసంత లక్ష్మి




నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్న ఆలయ సమీపంలో మమత ఆసుపత్రి సౌజన్యంతో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గర్భిణులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మమత ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిపుణులైన గైనకాలజిస్టులు గర్భిణులకు స్కానింగ్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడ నయన్ రాజ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పేద కుటుంబాలకు చెందిన గర్భిణీ మహిళలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వసంత లక్ష్మి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో పేద ప్రజల కోసం ఆసుపత్రి తరపున వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మరిన్ని సేవలను అందిస్తామన్నారు. వైద్య శిబిరంలో 1000 మందికి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి చెందిన మా అంబీ మహిళా సేవా సమితి సభ్యులు వసంత లక్ష్మి ని గజమాలతో సన్మానించారు. అనంతరం స్థానిక మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి, నిహారిక, గోపాలమ్మ, చంద్రయ్య, మమత ఆసుపత్రి పీఆర్వో ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ బొల్లారం మున్సిపల్ ఉపాధ్యక్షులు రాజ్‌గోపాల్, మాజీ ఎంపీ టీసీ కృష్ణం రాజు, స్థానిక నాయకులు చక్రపాణి, పాస్టర్ శంకర్, దినవాథ్, రాజారామ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- ఈఎస్ఐ, పీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.సాయిలు, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పీ. మంగా మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు 45 ఏండ్లకు పైగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని.. అయినప్పటికీ వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత లేదన్నారు. ప్రభుత్వాల అనేక రకాల సర్వేలు, బీఎల్వో డ్యూటీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా పనిచేస్తున్నారని.. పని ఒత్తిడితో అనారోగ్య సమస్యలు వస్తే ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుందామంటే హెల్త్ కార్డు దిక్కు లేద న్నారు. అనేక రకాల సేవలు అందిస్తున్న అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పిం చాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాల న్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. రిటైర్మెంట్ వయస్సు 60 ఏం డ్లుగా నిర్ణయించాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని, రెగ్యు లరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్త పోరా టానికి అంగన్వాడీ ఉద్యో గులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షురాలు వి.శశికళ, యూనియన్ నాయకులు నాగేశ్వరి, ఏసు, మని, జమున, నాగలక్ష్మి, శివలక్ష్మి, అనురాధ, సత్య, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ వారు మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం-2023ను ఘనంగా నిర్వహించారు. భారతీయ ఫీల్డ్ హాకీ ప్లేయర్ ధ్యాన్‌చంద్ ఒక స్ఫూర్తిదాయకమైన చిత్రాన్ని ఈ సందర్భంగా ప్రదర్శించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ క్రీడలు, ఆటల పోటీ లను నిర్వహించి, విజేతలకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. బీఏ సైకాలజీ విద్యార్థిని రియా సాహంకు 2023 ఏడాదికి గాను 'అత్యుత్తమ క్రీడా ప్రదర్శన' అవార్డును ఇచ్చి సత్కరించారు. గీతం కళాకృతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులను, అలరించాయి.

జాతీయ క్రీడా దినోత్సవం గురించి..

మేజర్ ధ్యాన్ చంద్ శాశ్వతమైన వారసత్వానికి ఘన నివాళిగా మనదేశంలో ప్రతియేటా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారు. మనదేశంలో బలమైన క్రీడా సంస్కృతి అభివృద్ధికి ఇది ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. కేవలం పోటీ కోసమే కాకుండా సంపూర్ణ వ్యక్తిగత ఎదుగుదల కోసం వివిధ క్రీడలు, ఆటలలో చురుకుగా పాల్గొనేలా యువతను ప్రోత్సహిస్తుంది. క్రమశిక్షణ, పట్టుదల, క్రీడా స్ఫూర్తి, బృంద కృషి వంటి వాటిపై అవగాహనను పెంపొందించడమే కాక, వారి దినచర్యలో భాగంగా మార్చే లక్ష్యంతో దీనిని నిర్వహిస్తారు. అథ్లెట్ల సహకారం, సంకల్పం, వారి అసాధారణ విజయాలు, సమాజంపై దాని ప్రభావాన్ని గుర్తుచేసుకోవడానికి జాతీయ క్రీడా దినోత్సవం తోడ్పడుతుంది.

ముదిరాజులకు అన్ని పార్టీలు ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలి

- నీలం మధుకు బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వాలి
- జోగిపేటలో భారీ ర్యాలీ



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో జోగిపేటలో ముదిరాజులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. హనుమాన్ చౌరస్తా, తహసీ ల్దార్ కార్యాలయం, బసవేశ్వర విగ్రహం మీదుగా క్లాక్ టవర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం యువత జిల్లా నాయకులు, 12 వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముదిరాజ్‌లు 60 లక్షలకు పైగా ఓటర్లున్నా, అధికార పార్టీ ఒక్క ఎమ్మెల్యే స్థానానికి టిక్కెట్‌ను కేటాయించకపోవడంతో బాధా కరమన్నారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీలు చట్టసభల్లో ముదిరా జులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే టిక్కెట్ విష యంలో బీఆర్ఎస్ అధిష్టానం పునరాలోచించాలని, నీలం మధు ముదిరాజ్‌కు టిక్కెట్‌ను కేటాయించాలన్నారు. ముది రాజుల పక్షాన ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. కేసీఆర్ ఉద్యమం నుంచి ముదిరాజుల పాత్ర ఎంతో కీలకవని, ఆత్మ బలిదానాలు కూడా చేసుకు న్నార న్నారు. అందోల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రామ కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అతి తక్కువ కులస్తులకు ఎక్కువ సీట్లు కేటాయిస్తూ ముదురాజులను విస్మరిస్తున్నా రన్నారు. చట్టసభల్లో ముదిరాజుల ప్రతినిత్యం లేకపోవడంతో వారి సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. రాజకీయంగా ఆర్థికంగా ముదిరాజులు ఎంతో నష్టపోతున్నారన్నారు. అనంతరం నీలం మధు ఎన్నికల బరిలో నిలిస్తే తనవంతుగా ఎన్నికల ఖర్చుల నిమిత్తం రూ.1 లక్షను అందజే యనున్నట్లు కౌన్సిలర్ నాగరాజ్ (నాని) ప్రకటించి, రూ.లక్ష చెక్కును ముదిరాజ్ సంఘం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం పోలిట్ బ్యూరో సభ్యుడు బి.నారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు ప్రవీణ్, సురేందర్, నర్సింలు, రామకృష్ణ, సత్యం, సంతోష్, అంజనే యులు, ర్సింలు, రాజు, రాకేష్, శ్రీనివాస్, మల్లేశం, కృష్ణాగౌడ్, శేఖర్, గోపాల్, దశరథ్, సత్యం, లక్ష్మణ్, వినోద్ తదితరులు ఉన్నారు.

బాల బాలికలకు పరుగు పందెం పోటీ

విజేతలకు బహుమతుల అందజేత





నవతెలంగాణ-మెదక్ : నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని మంగళవారం ఉదయం మెదక్ వెల్కమ్ బోర్డు నుంచి గాంధీనగర్ చౌరస్తా వరకు బాలురకు 5కె, బాలికలకు 2 కె రన్ నిర్వహించారు. మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఊపి క్రీడాకారుల రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు సంయోద్దీన్, మామిళ్ళ అంజనేయులు, స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్, మెదక్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాసరావు, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మధుసూదన్, మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, మహిపాల్, రాజేందర్, శ్యామ్, రవి క్రీడాకారులు పాల్గొన్నారు.

నిజాంపేటలో ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ అనూష, అధ్యర్యంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ పి ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీకి సంబంధించి నిజాంపేటలో గ్రామ సభ నిర్వహించామన్నారు. ఉపాధి హామీకి కూలీల వేతనాలకు సంబంధించి రూ.46,05,426 లు, కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ.7,43,669ల మెటీరియల్, మొత్తం కలుపుకొని రూ.53,49,955లను ఉపాధి కూలీలకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, ఎంపిటిసి లహరి రెడ్డి,కార్యదర్శి నర్సింలు, అంగన్వాడి టీచర్లు రేణుక, మణెమ్మ, దుర్గేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్,సి ఏ అనిల్, కరోబార్ కొండల్ రెడ్డి, ఆశా వర్కర్లు బండారి లక్ష్మి ,బాలమణి , బండారి అనిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రతి ఏటా మాదిరిగానే జాతీయ క్రీడా దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన క్రీడా అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ 1928, 1932, 1936లో జరిగిన ఒలంపిక్ క్రీడల్లో పాల్గొని భారతదేశానికి హాకీలో స్వర్ణ పతకం తేవడంలో విశేషంగా కృషి చేశారన్నారు. స్వయంకృషితో కష్టపడిన ధ్యాన్ చంద్ ఇటు క్రీడల్లో అటు సైన్యంలో సేవలను అందించి హాకీ క్రీడకు గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటుచేసి, ఆయా గ్రామాల్లో యువకులు, విద్యార్థులు క్రీడల్లో రాణించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు పిల్లలు అరగంట పాటు వ్యాయామం క్రీడల్లో పాల్గొంటే శారీరక ధృఢత్వం పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యువకులు గ్రామాలలో పట్టణాలలో సెల్ ఫోన్లకు పరిమితమై క్రీడల పట్ల ఆసక్తి చూపడం లేదన్నారు. ప్రతిరోజు కనీసం అరగంట పాటు క్రీడలు, వ్యాయామంపై దృష్టి పెట్టాలన్నారు. మెదక్ పట్టణంలో అధునాతన వసతులతో నిర్మించిన స్టేడియంను యువకులు క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా మెదక్ స్టేడియంలో ఉన్న సింథటిక్ ట్రాక్ ను యువకులు సద్వినియోగం చేసుకొని రన్నింగ్ పోటీలలో విజయం సాధించాలన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను తయారు చేయాలన్న ఉద్దేశంతో క్రీడా పోటీలను సీఎం కప్ నిర్వహించి రాష్ట్రస్థాయి వరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రభుత్వం కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చలో మైదాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చండీ నుంచి సికింద్రాబాద్‌కు బస్సును పునరుద్ధరించాలి

డిపో మేనేజర్‌కు సీఐటీయూ నాయకుల వినతి



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని చండి గ్రామం నుంచి సికింద్రాబాద్ వరకు బస్సును పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో మేనేజర్‌కు సీఐటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం మేడ్చల్ డిపోకు చెందిన బస్సు, వెల్దుర్తి నుంచి చర్లపల్లి గ్రామం మీదుగా. శివంపేట మండల పరిధిలోని పోతుల గూడ ,పాంబండ, ఉసిరిక పల్లి,, చండి, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్, గ్రామాల మీదుగా సికింద్రాబాద్‌కు. ఉదయం 8 గంటలకు, రాత్రి 8 గంటలకు వెళ్లిందన్నారు .రెండు సంవత్సరాల నుంచి బస్సు బంద్ కావడంతో ఆయా గ్రామాల్లోని రైతులకు, పాల వ్యాపారులకు విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు .ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నర్సాపూర్ డిపోకు చెందిన బస్సును ఆయా గ్రామాల మీదుగా నడపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ హనుమంతు వెంకటరమణారావు
ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



నవ తెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని. నర్సాపూర్ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ వెంకటరమణ రావు అన్నారు. మంగళవారం టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు టీడీపీ నాయకులు ధర్నా చేపట్టారు అనంతరం ఆర్డీవో శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేకుంటే ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆవుల రాజిరెడ్డికి టికెట్ కేటాయించాలి

కాంగ్రెస్ నాయకుడు వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఆవుల రాజిరెడ్డి వర్గీయులే అత్యధికంగా ఉన్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి అన్నారు. ఆవుల రాజిరెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నారన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ రాజిరెడ్డి వైపే మొగ్గు చూపుతున్నారన్నారు కాంగ్రెస్ పార్టీలో పూర్వం నుంచి ఉన్న వ్యక్తి అన్నారు. పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే నర్సాపూర్ నియోజకవర్గంలో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో పట్టు లేని వారికి టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు అనునిత్యం వెన్నంటు ఉండి నిరుపేదలకు పెళ్లిళ్లకు ఆపదలో ఉన్నవారికి గుడి గోపురాలకు ఎన్నో సహాయ సహకారాలు అందించిన వ్యక్తి ఆవుల రాజిరెడ్డి అన్నారు. అభాగ్యులకు ఎన్నో సేవలు చేసిన వ్యక్తి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే ప్రజలతో మమేకమై గెలిపించుకొని నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు . అధిష్టాన వర్గం ఎమ్మెల్యే టికెట్ ఆవుల రాజిరెడ్డికి ఇవ్వాలని వారు కోరారు.

బీజేపీలో చేరిన పెద్ద తాండా యువకులు



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని పెద్ద తాండాకు చెందిన 50 మంది యువకులు బీజేపీ పట్టణ అధ్యక్షుడు నేనావత్ వసురామ్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే రఘునందన్ వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వసురామ్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి రఘునందన్ రావుతోనే సాధ్యమని, త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దుబ్బాకలో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని, తమ మద్దతు రఘునందన్‌కేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు కేతావత్ నితిన్ నాయక్, యూత్ అధ్యక్షుడు నేనావత్ అశోక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు నేనావత్ నరేష్, నవీన్, సుభాష్, సంతోష తదితరులు పాల్గొన్నారు .

నూతన తహసిల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల నూతనంగా పదవీ బాధ్యతల్ను చేపట్టిన తహసిల్దారు రియాజ్ ఉన్నిసా బేగంను తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్ల నవీన్ , ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, తమ పార్టీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, ట్రెజరర్ బాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ ,భీమ్రావుపల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఎల్ల పోచయ్య మంగళవారం గుండెపోటుతో మరణించాడు మరణ వార్త తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి గౌస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుబ్బరాజం గౌడ్, ఎక్స్ ఎంపిటిసి అంజ గౌడ్, వెంకట్ గౌడ్, వర్షా గౌడ్, రాజా గౌడ్ ,తిరుపతి గౌడ్, పి వీరయ్య ,కృష్ణ గౌడ్, అంజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పి రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నస్కల్ రైతు వేదికలో రైతులకు అవగాహన

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని నస్కల్ రైతువేదికలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేయుటకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఎకరాకు 57 ఆయిల్ ఫామ్ మొక్కలు సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా సబ్సిడీ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ సంవత్సరానికి అంతర పంటల సాగు నిర్వహణకు రూ.4200 చొప్పున ఇవ్వడం జరుగుతుందని సూచించారు. నాలుగు సంవత్సరాలకు ఈ మొక్కలు కాతకోస్తాయని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలలో ఇతర అంతర పంటలు గా వేరుశనగ, పత్తి మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటలు వేసుకోవచ్చని సూచించారు. ఇతర వివరాలకు వ్యవసాయశాఖ ఏఇఓ , ఏఓ, లేదా హెచ్ఓ లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గణేష్ కుమార్, రైతు బంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ నరసయ్య గారి విజయ్, రైతులు లక్ష్మా గౌడ్, నగేష్, లింగం ఇతర రైతులు పాల్గొన్నారు.

మాస్టర్ మైండ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

- విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూళ్లు
- ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి
- డిఈఓకు వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



నవతెలంగాణ-మెదక్

విద్యార్థుల నుంచి అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్న మాస్టర్ మైండ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ కలెక్టరేట్లో డిఈఓ రాధాకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని మాస్టర్ మైండ్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా అడ్మిషన్ పేరుతో ఒక్కో విద్యార్థి వద్ద నుంచి రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు ఫీజు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. కళాశాల చదువు పూర్తయి సర్టిఫికెట్ల కోసం వచ్చిన విద్యార్థుల నుంచి రూ. 5000 తీసుకుంటున్నారన్నారు. ఇదే విషయాన్ని ప్రిన్సిపాల్‌ని విద్యార్థులు అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. కనీస మౌలిక వసతులు లేకుండా ల్యాబ్‌లు కేటాయించకుండా కళాశాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఫీజులు కడితేనే కళాశాలకు రావాలని, లేకపోతే ఇంటి దగ్గరనే పనులు చేసుకోవాలని బాధ్యతారహితంగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం అండ

ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సాయం
ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

ఇందులేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇండ్లు కూలిపోయిన బాధితులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఎంపీడీవోలతో కలిసి ఇల్లు కోల్పోయిన 34 మంది బాధితులకు రూ 3200 చొప్పున అందజేశారు. పెద్దాపూర్ గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. వర్షానికి ఇండ్లు కూలిపోయిన మరో 12 మందికి వారి వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని వారన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజలను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ బాబు, అధికారులు ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-చేగుంట

జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో మంగళవారం గుండ్ల చెరువు లో ఉదయం చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన రొండ్ల శ్రీనివాస్ రెడ్డి (38) చిన్నప్పటి నుంచి ఫిట్స్‌తో ఇబ్బందులు పడుతున్నాడు. పెళ్లి కాకపోవడంతో పాటు, ఇటీవల మద్యానికి బానిస అయ్యాడు. 27వ తేదీన అర్ధరాత్రి 12 గంటలకు బయలుదేరి ఇంటి నుంచి బయటకు వెళ్తుండగా, తల్లి అనసూయ ఎక్కడికి వెళ న్నావని అడగడంతో మళ్లీ వస్తానని చెప్పి వెళ్ళాడు. తిరిగి రాలేకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుచుండగా, మంగళవారం నాలుగో కుమారుడు సాయి రెడ్డి గుండ్ల చెరువుకు కాలకృత్యాల నిమిత్తం వెళ్ళాడు. చెరువులో ఏదో పైకి తేలుతూ కనబడడంతో అనుమానం వచ్చి, తమ కుటుంబ సభ్యులకు, గ్రామపంచాయతీ కార్మికులకు తెలియజేయడంతో చెరువు వద్ద వెళ్లి చూడగా శ్రీనివాస్ రెడ్డి మృతదేహం నీటిపై తేలి ఉంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని తల్లి అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తూప్రాన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

వృద్ధుల కోసం పోస్టల్ బ్యాలెట్

- జిల్లాలోని అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో ఎలక్ట్రోలిటరసీ క్లబ్‌ల ఏర్పాటు
- కలెక్టర్ రాజర్షి షా
- కలెక్టరేట్లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



నవతెలంగాణ-మెదక్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 80 సంవత్సరాలు పైబడి వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడానికి అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడానికి ఇది దోహదపడుతుందన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నదన్నారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు వేధించినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వికలాంగులు, వయోవృద్ధుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఒక సహాయకుడి ఏర్పాటు సౌకర్యం ఉంటుందన్నారు. వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ కోసం అన్ని పోలింగ్ కేంద్రాల బిఎల్వోలు వయోవృద్ధుల దగ్గరికి వెళ్లి ఫారం నెంబర్12 డి నింపి రిటర్నింగ్ అధికారికి పంపాలన్నారు. గతంలో ప్రతి సంవత్సరం జనవరిలో మాత్రమే నూతన ఓటరు నమోదుకు అవకాశం ఉండగా ప్రస్తుతం సంవత్సరానికి నాలుగు సార్లు జనవరి, ఏప్రిల్, జూలై, ఆగస్టు నెలలో నూతన ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఉన్నత విద్యా సంస్థలలో ఎలక్ట్రోలైట్రసి క్లబ్బు ఏర్పాటు చేసి ప్రతివారం కమిటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలలో ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాలపై వ్యాసరచన, ఉపన్యాసం పోటీలను నిర్వహించడంతో పాటు ఎన్నికల ప్రక్రియ ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగం ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలు చెప్పిన మైనంపల్లి

- 3 నెలల నుంచి ఎదురుచూస్తున్న వృద్ధులు
- ఎలాగైనా ఆదుకోవాలని మహిళలు వేడుకోలు
- బోర్లు వేశారు మోటార్లు బిగించడం మరిచారు

నవతెలంగాణ-నిజాంపేట

అనాధలకు భర్తలు చనిపోయిన స్త్రీలకు వారి పిల్లల భవిష్యత్తు కోసం ఒక్కొక్క కుటుంబానికి రూ.25 వేల ఫిక్స్ డిపాజిట్ చేస్తామని మైనంపల్లి రోహిత్ రావు చెప్పి దాదాపు మూడు నెలలు అవుతున్నదని మండలంలోని వృద్ధ మహిళలు బాధితులు ఆరోపిస్తున్నారు. ఎంతో ఆశగా ఎదురుచూసిన మహిళలకు నిరాశ ఎదురైందని పలువురు చర్చించుకుంటున్నారు. దీనస్థితిలో ఉన్న కుటుంబాలకు ఏదో చేస్తాడని ఎదురుచూసిన మహిళలు నిరాశతోనే కుమిలిపోతున్నారు. మైనంపల్లి రోహిత్ రావు వర్గీయులు మాత్రం ఏమి చెప్పలేకపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ తీసుకుని ఎమ్మెల్యేగా గెలిచి వచ్చి మీకు సేవ చేస్తానని మండలంలోని ప్రజలకు చేరువయ్యాడు. మండలంలోని గ్రామాల లో బోర్లు వేయించడం కూడా జరిగిందని ఇప్పటికి వాటికి మోటార్లు బిగించలేదన్నారు. కానీ ఆయన ఆశలకు ప్రభుత్వము తగినట్టుగా బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వలేకపోయింది . ఆయన ఆశలు అడియాశలు అయ్యాయి. ఏది ఏమైనాప్పటికీ మండలంలోని అనాధలకు వృద్ధ మహిళలకు ఫిక్స్ డిపాజిట్లు చేసి వారిని ఆదుకోవాలని, అదేవిధంగా గ్రామాలలో వేసిన బోర్లకు మోటర్లు బిగించినట్లయితే ఆయన అభిమానులు వర్గీయులు ఎంతో సంతోషపడతారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనాంపల్లి రోహిత్ రావు వెంటనే స్పందించి కార్యక్రమాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు

వెంటనే బాధితుల ఖాతాలలో డబ్బులు వేయాలి
ధర్మారెడ్డి,మాజీ సర్పంచ్ గ్రామం వెంకటాపూర్



మండలంలోని గ్రామాలలో కొంత మంది అనాధలకు వృద్ధ మహిళలకు భర్త చనిపోయిన స్త్రీలకు వారి పిల్లల పేరు మీద ఒక్కొక్క కుటుంబానికి రూ.25 వేల చొప్పున బ్యాంకులో ఫిక్స్ డిపా జిట్ చేస్తానని చెప్పిన మైనంపల్లి రోహిత్ రావు వెంటనే వారి ఖాతాలలో ఫిక్స్ డిపాజిట్ చేయాలి. సోషల్ సర్వీస్ వ్యక్తిగా ప్రజలలో మన్ననలు పొందిన వ్యక్తి మాట ప్రకారం వ్యవహరించాలన్నారు. గ్రామాలలో నిరక్షరాశులు ఎక్కువమంది ఉంటారు కాబట్టి వారికి ఆశలు చూపి నిరాశ పడేవిధంగా చేయకూడదు. వేసిన బోర్లలో కూడా మోటర్లు బిగించాలి.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఎల్ల చిన్న పోచయ్య గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి, మంగళవారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగం గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ నర్సింలు, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, నసీరుద్దీన్, జిల్లా రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి

- విద్యార్థులకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ- కొల్చారం

భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ రావు ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రతి విద్యార్థినీ విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో ముందుండాలని క్రీడలు శారీరకంగా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసి వారిని మరింతగా ప్రోత్సహించి క్రీడా రంగాన్ని అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ యువత నాయకుడు సంతోష్ రావు క్రీడల పట్ల తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ వారికి క్రీడా వస్తువులను, నోట్ బుక్స్ లను అందజేయడం జరిగిందన్నారు. అంతకుముందు నిర్వహించిన టుకే రన్ లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత రమేష్, జడ్పీటీసీ మేఘాల, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఆత్మకమిటి డైరెక్టర్ అంజనేయులు, వడ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో కార్యాలయం పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ పి. జే. పాటిల్



నవతెలంగాణ-జగదేవపూర్

వచ్చే నెల 20లోపు మండల సమీకృత కార్యాలయ సముదాయాల నిర్మాణ పనులను అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఐఓసీ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యాలయ సముదాయ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ రమేష్‌కు సూచించారు. ఐఓసీలలో కరెంట్ కనెక్షన్ ట్రాన్స్ ఫార్మర్ అమర్చి ప్రతి కార్యాలయానికి వేర్వేరు మీటర్‌లను అమర్చాలన్నారు. సంపు నిర్మాణం పైన ట్యాంక్ నిర్మాణం పూర్తికాగానే తాగునీటికి మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారికి తెలిపారు. వాడుకోడానికి మిగత అవసరాల నిమిత్తం బోర్ వాటర్ వాడుకునే సౌకర్యం కల్పించాలని నిర్మాణ ఏజెన్సీకి తెలిపారు. పెద్ద కార్యాలయం కాబట్టి ప్రజల తాకిడి ఎక్కువగా ఉంటుందని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి ఐఓసి చుట్టూ ప్రహరి గోడ నిర్మించుకోవాలని, ఐఓసి చుట్టు ప్రహరీ గోడ పూర్తి కాగానే హరితహారం ద్వారా మొక్కలు నాటాలన్నారు. జగదేవపూర్ ఐఓసి సెప్టెంబర్ 20లోపు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డిఓ బన్సీలాల్, ఎంపీపీ బాలేశం గౌడ్, స్థానిక సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, డిఈ ప్రభాకర్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఆర్ఐ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ, విద్యుత్ ఎఇ చంద్రమోహన్, పీర్లపల్లి సర్పంచ్ యాదవ రెడ్డి, తీగుల్ నర్సాపూర్ సర్పంచ్ రాజిత రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఇక్బాల్, మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేశం, వార్డ్ సభ్యులు మహేష్, ఆయా మండల ప్రజాప్రతినిధులు ఉన్నారు.

బగలాముఖీ శక్తిపీఠంలో విశేషపూజలు

బగలాముఖీ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీనివాసరావు



నవ తెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట :మండల కేంద్రంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి మంగళవారం రోజున బగలాముఖీ ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. అమ్మవారికి హరిద్రార్చన, సహస్రనామార్చన, పీతవర్ణ పుష్పాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష పూజలలో తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, అమ్మవారి దర్శనం చేసుకున్నారు.అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

బగలాముఖీ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్

శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి జరిగిన విశేషపూజలలో మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొని, అమ్మవారి దర్శనం చేసుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారి ప్రత్యేక హోవనములో పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ప్లాంట్‌ను సందర్శించిన యూనిసేఫ్ బృందం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

దేశంలోనే ఇలాంటి మిషన్ భగీరథ ఏ రాష్ట్రంలో లేదనియూనిసేఫ్ సభ్యుల బృందం శ్రీమతి రాధిక శ్రీవాస్తవ్ -పార్ట్నర్ షిప్ స్పెషలిస్ట్, వెంకటేష్ ఆలాపర్తి - వాష్ స్పెషలిస్ట్, రాఘవ్ ఆరోరా - పార్టనర్షిప్ అసోసియేట్‌లు అన్నారు. మంగళవారం కోమటి బండలోని మిషన్ భగీరథ ప్లాంటును వారు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మంచినీటి సరఫరా చేసే ప్లాంట్ ఎక్కడ చూడలేదన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో వాటర్‌ని ఎలాంటి మలినాలు లేకుండా శుద్ధి చేసే ప్లాంట్ తెలంగాణలో ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. అన్ని రాష్ట్రాలు ఇలాంటి నిర్మాణాలు చేపట్టి కెమికల్స్ లేని తాగునీటిని శుద్ధి చేసే ప్లాంట్లను నిర్మించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గ గజ్వేల్‌లో పీఎం మోడీ చేతుల మీదుగా మిషన్ భగీరథ ప్లాంట్‌ను ప్రారంభించారని గుర్తు చేశారు. అక్కడే ఉన్న అధికారులతో ప్లాంట్‌కు సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస చారి, కార్య నిర్వాహక ఇంజనీర్ టి.రాజయ్య, డి ఈ ఈ లు సుమలత, నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే భక్తులకు ఇబ్బంది



నవ తెలంగాణ-కొమురవెల్లి : కొమురవెల్లి మల్లన్న ఆలయం నుంచి రాజీవ్ రహదారి కమాన్ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే భక్తులకు వాహన దారులకు తీవ్రఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం బీజేపీ నాయకులతో రోడ్డు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రోడ్డుపైన కంకరపరచి తారు వేయకుండా గత 30 రోజుల నుంచి అలాగే ఉంచడం వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంకరపై వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, కాంట్రాక్టర నిర్లక్ష్యం అధికారుల అలసత్వంతో మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు పరిసర గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మండల బీజేపీ అధ్యక్షుడు దండ్యాల వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొడుగం కృష్ణారెడ్డి. ఉపాధ్యక్షులు గన్నెబోయిన శ్రీనివాస్,. సనాది కరుణాకర్ దళిత మోర్చా అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి బాబు తదతరులు పాల్గొన్నారు.

ఎన్నికల లబ్ధి కోసమే తాయిలాలు

నవతెలంగాణ-నంగునూరు

ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ చేతివృతుల వారికి లక్ష రూపాయల సహాయం, మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం, రైతు రుణమాఫీ ప్రకటించడం ఎన్నికల జిమ్మిక్కుల కోసమేనని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ ఆరోపించారు. మంగళవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు తాయిలాలు అందించి ఓట్లు దండుకొని ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ప్రజలు గ్రహిస్తున్నారని తెలియజేశారు. గత ఎన్నికల ముందు ప్రకటించిన రైతు రుణమాఫీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మాఫీ ప్రకటన చేసి రైతులకు ఏదో మేలు చేస్తున్నామని గొప్పలు చెప్పడం కాదని నిజంగా రైతుల మీద ప్రేమ ఉంటే రైతులు మిత్తీలు ఎంతకట్టారో తెలుసుకొని వాటిని కుడా మాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మాటను మరిచి పోయి కుటుంబానికి అర్హులైన వారికి లక్ష రూపాయలు ఇచ్చి మైనార్టీలను మోసం చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు బడె అశోక్, బడుగు సదానందం, నవీన్, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్, పాలెపు కనకయ్య గౌడ్, కె. సత్తిరెడ్డి, బోజు రాములు తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగంలో సత్తా చాటిన గీతాంజలి స్కూల్ విద్యార్థులు





నవ తెలంగాణ-గజ్వేల్

క్రీడారంగంలో గజ్వేల్ గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని స్కూల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గీతాంజలి పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో నైపుణ్యం చాటాలని ఆశిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు గజ్వేల్ గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థి, ఈనెల 26 నుంచి 27 వరకు వరంగల్ లోని నర్సంపేట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో సిద్దిపేట జిల్లాకు తృతీయ స్థానం రావడం జరిగిందన్నారు. అందులో గజ్వేల్ గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థి జే.జోయల్ శామ్ పాల్గొనడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ వి.మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ పి.కవితా అలాగే పాఠశాల బృందం అభినందించారని పాఠశాల పి.ఈ.టి జి. కిరణ్ తెలిపారు.

క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యం

స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం



నవ తెలంగాణ-సిద్దిపేట

క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోమటి చెరువు వద్ద 2 కే రన్ ను నిర్వహించారు. ఈ పోటీలను స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు కృషితో క్రీడలు దినదినాభివృద్ధి చెందుతున్నాయని, ఇక్కడ అనేక అసోసియేషన్లు క్రీడల కొరకు చాలా కృషి చేస్తున్నాయని, నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు చెబుతున్నట్లు తెలిపారు. సిటిజెన్ క్లబ్ సిద్దిపేట సంపూర్ణ సహకారాలు అందించారని, వారి యొక్క సహకారంతో 2కే రన్‌లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. వ్యాయామ విద్యకు విశేష కృషిచేసిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సత్యానందం, కాటం శ్రీనివాస్, కనకయ్య, బండారుపల్లి శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, పేట టీఎస్ అధ్యక్షులు తోట సతీష్, ఏరువా అశోక్, రవీందర్ రెడ్డి , వెంకట్ స్వామి , కాటం శ్రీనివాస్, బండారుపల్లి శ్రీనివాసులు , దామర మల్లేశం హరికిషన్, ఉప్పలయ్య, ప్రవీణ్, రాజమోహన్ గౌడ్ , బాల్ రాజ్ , సంపత్ , నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, ప్రవీణ్, సంజీవ్, వ్యాయామ ఉపాధ్యాయులు, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు, డైరీల అందజేత

నవతెలంగాణ-మర్కుక్



గుణాత్మకమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ పాఠశాలల కు దీటుగా అంగడికిష్టాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నడపడం గర్వకారణమని జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసీ గోలి నరేందర్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు టై, బెల్టులను మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, డైరీలను ఎంపీటీసీ గోలి నరేందర్‌లు గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్‌లతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. తమ పిల్లలు బాగా చదువుకుని ఎదగాలని, ప్రయోజకులు కావాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారని, అలాంటి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యాభివృద్ధిలో భాగస్వాములైతే ప్రాథమిక విద్య అన్ని విధాలుగా అభివృద్ధి చెందడమే గాక విద్యా ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎస్. బాల్ రెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఓంకార్ రాధ కృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, హారిక, వివిలు నవీన తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన సిద్ధిరాములుకు రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరాన్ పల్లి గ్రామ చెందిన సిద్ధిరాములు ఇటీవల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేసుకొని తన ఆర్థిక పరిస్థితిని తన దృష్టికి తీసుకురావడంతో మంత్రి హరీష్ రావు చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

గజ్వేల్‌లో బీజేపీ ఎస్సీ మోర్చా రాస్తారోకో



నవ తెలంగాణ-గజ్వేల్

దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలని లేనట్లయితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి దళితులు తగిన బుద్ధి చెప్తారని బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్ అన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో గజ్వేల్‌లో దళిత బంధుకై మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి , బీజేపీ ఎస్సీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షులు సంఖ్య యాదగిరి, జిల్లా ఇంచార్జ్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ అర్హులైన నిరుపేద కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం బీఆర్ఎస్ తొత్తులకు మాత్రమే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలన్నారు. లేనియెడల ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, బీజేపీ జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ధారా యాదగిరి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ అసెంబ్లీ కో-కన్వీనర్లు ఎల్కంటి సురేష్, బండారి మహేష్, గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు ఉప్పల మధుసూదన్, పంజాల అశోక్, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు కోదండం శ్రీనివాస్, కొండపాక మండల అధ్యక్షులు మన్నెం శశిధర్ రెడ్డి, మర్కుక్ మండల అధ్యక్షుడు తోడుపునురి రమేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్ యాదవ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ మన్నే శేఖర్, బీజేపీ ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఆకారం అశోక్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శి పంజల వెంకట్ గౌడ్,పెద్యాల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు మైసా విజయ్, నరసింహ చారి, గజ్వేల్ మండల్ బిసి మోర్చా అధ్యక్షులు కుమార్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు మర్కంటి ఎగోండ, పట్టణ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కాశమైన నవీన్, బీజేపీ ఎస్సీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీద ప్రశాంత్, బీజేపీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ ఆనంద్ సాయి గౌడ్, వర్గల్ మండల సోషల్ మీడియా కన్వీనర్ మధు, బీజేపీ నాయకులు మహేష్ చారి, మంకీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

బీసీలంతా ఐక్యమత్యంగా ఉండాలి


- 5న గజ్వేల్‌లో సభను విజయవంతం చేయాలి
- బీసీ సంఘాల ఐక్య వేదిక నేతలు ఐలయ్య, భాస్కర్



నవతెలంగాణ-జగదేవపూర్

రాజ్యాధికారం వైపు బీసీ కులాలన్ని అడుగులు వేయాలని, అధికారం కోసం సమిష్టి పోరాటాలు చేయాలని బీసీ సంఘాల జెఏసి నేత కాముల్ల ఐలయ్య, గాడిపల్లి భాస్కర్‌లు కోరారు. మంగళవారం జగదేవపూర్‌లో బీసీ కులాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రకారం బీసీ కులాలు అరవై శాతం వరకు ఉంటే చట్ట సభలకు వచ్చేసరికి జనాభా ప్రకారం సీట్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా ఐక్య వేదికతో ఒకే గొడుగు కిందికి చేరుకుని రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని కోరారు. ఆర్థికంగా ఎదిగిన రాజకీయంగా ఎదగడం లేదని, రాజకీయంతో బీసీలకు రాజ్యాధికారం సాధ్యమన్నారు. గ్రామస్థాయి పదవులకే పరిమితం కాకుండా ఎమ్మెల్యే, ఎంపిలతో పాటు సీఎం స్థాయి వరకు చేరుకోవాలని కోరారు. బిసిలకు పదవులు బిక్ష కాదని, హక్కు అని వివరించారు. వచ్చే నెల 5న గజ్వేల్ లో నిర్వహించే బిసి సంఘాల గర్జన సభకు బిసి బిడ్డలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

బీసీ కులాల ఐక్య వేదిన మండల కన్వీనర్‌గా బలరాం



జగదేవపూర్ మండల బిసి కులాల ఐక్య వేదిక అడహాక్ కమిటిని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా జర్నలిస్టు బలరాం, కో కన్వీనర్‌లుగా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, కందుల బాల్రాజు వేణు,భూమయ్య, మల్లేశం,హరిప్రసాద్, వెంకటయ్య,శ్రీరాములు, యాదగిరి,బాల్ నర్సయ్య, జహంగీర్,పాండుగౌడ్,వెంకట్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జగదేవపూర్ మాజీ సర్పంచ్ కరుణకర్, రజక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లేష్, ముదిరాజ్ సంఘం జగదేవపూర్ గ్రామ అధ్యక్షుడు బాలయ్య, ఎంపిటిసి కిరణ్ గౌడ్, గుంటుక శ్రీనివాస్ మల్లేశం రమేష్ బిక్షపతి వివిధ కులాల సంఘాల నాయకులు శ్రీనివాస్ గౌడ్, భూమయ్య, బాల్ రాజు, యాదగిరి, రమేష్, సత్తయ్య, శ్రీనివాస్, రాజు, బాలకిసాన్, బలరాం,మల్లేశం,స్వామి, కనకయ్య, చందు పాల్గొన్నారు.

మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో కవితల పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రజా కవి కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా స్థాయిలో మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో కవిత్వం పోటీలు నిర్వహిస్తున్నట్టు మంజీరా రచయిత ల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 25 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పాఠశాల, కళాశాల విద్యార్థులు, యువతీ యువకులు తమ కవితలను పంపి ఈ పోటీ లో పాల్గొనవచ్చన్నారు. భారత రాజ్యాంగ విలువలు సమానత్వం, తెలంగాణ సాంస్కృతిక వైశిష్టం ఇతివృత్తాలుగా కవితలు రాయవచ్చని తెలిపారు. ప్రథమ, ద్వితీయ కవితలకు ఒక్కొక్క దానికి రూ.1500, రూ.1000 చొప్పున బహుమతులు ఇవ్వబడతాయని తెలిపారు. వచన కవితలను సెప్టెంబర్ 6లోగా సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో క్లబ్ మేనేజర్ మైసారెడ్డికి అందజేయాలని తెలిపారు. వివరాలకు 9490524724, 8499990345, 9441244773, 9866862983 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. కవిత 25 లైన్లకు మించకూడదని, ఏ కవితకు అనుకరణ అనువాదము అనుసృజన అయి ఉండరాదని, కవిత పైన కవి పేరు కవయిత్రి పేరు ఎక్కడ రాయకూడదని, కవి, కవయిత్రి పేరు, చిరునామా, చరవాణి సంఖ్య అన్ని హామీ పత్రంపైనే రాయాలన్నారు. ఎంపిక తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదేనని తెలిపారు. విజేతలకు సెప్టెంబర్ 9న బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, ఉపాధ్యక్షుడు అలాజ్ పూర్ శ్రీనివాస్, ప్రముఖ కవి, రచయిత తైదల అంజయ్య, తెరసం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, మరసం ప్రతినిధి మామిండ్ల లక్ష్మారెడ్డి, విద్యార్థి సంఘం నాయకుడు శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా బీసీకి అవకాశం కల్పించాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-చేర్యాల



జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థిగా బీసీ నేతకు అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ సీఎం కేసీఆర్‌ను కోరారు. చేర్యాల మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు 2014 లో బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్సీ హోదాలో తన తండ్రి నాగపురి రాజలింగంతో పాటు తాను కూడా పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరినప్పుడు ఎమ్మెల్సీగా మరోమారు అవకాశం కల్పిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాని నేటివరకు ఏ పదవి ఇవ్వలేదని వాపోయారు. తమతోపాటు పార్టీలో చేరిన వారందరికీ పలు దఫాలుగా పదవులు ఇచ్చారన్నారు. 9 సంవత్సరాల నుంచి ఏ పదవి ఇవ్వక పోయిన కేసీఆర్, పార్టీ మీద గౌరవంతో పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో తన తండ్రికి 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని, సమితి ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా పనిచేశారని తెలిపారు. నియోజకవర్గంలోని ఊరురా బలమైన స్థానిక బహుజన నాయకుడిగా ఎదిగిన రాజలింగం కుమారుడిగా అనేక నిస్వార్థ సేవ కార్యక్రమాలతో జనగామ నియోజకవర్గంలో గ్రామ గ్రామనా తిరుగుతూ మంచి పేరు సంపాదించుకున్నానన్నారు. సీఎం కేసీఆర్ గుర్తించి తనకు జనగామ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ ఓ సి చెక్కులను పలువురు బాధితులకు అందజేశారు.

మైనంపల్లి క్షమాపణ చెప్పాలి

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇటీవల మంత్రి హరీష్ రావుపై చేసిన వ్యాఖ్యలను నాగపురి కిరణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. బేషరతుగా హరీష్ రావుకు తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేకపోతే భౌతిక దాడులకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధ్యాన్ చందును ఆదర్శంగా తీసుకోవాలి

స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సామల సత్యనారాయణ

నవ తెలంగాణ-సిద్దిపేట



హాకి మాంత్రికుడు, హాకీ పితామహుడు, ఒలంపిక్స్‌లో మన దేశానికి స్వర్ణ పతకాలు తెచ్చిన ధ్యాన్ చందు ను క్రీడాకారులు ఆదర్శంగా తీసుకొని తమకు ఇష్టమైన క్రీడలో ఎదగాలని స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సామల సత్యనారాయణ సూచించారు. ధ్యాన్ చందు జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్‌లో మంగళవారం రాష్ట్రస్థాయి జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఖేలో ఇండియాలో సైకిలింగ్‌లో శిక్షణ పొందుతూ, జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన హంసి, శ్రీ హరిణి, హర్షిత, రావలి, రిజ్వానా బేగం, కరీమున్నీసా, అంకిత, కావ్య వర్షిని, సంతోష్, పవన్, హర్షవర్ధన్ సాయి, గరపెల్లి సుప్రీత్‌లకు రిటైర్డ్ పిడి, హ్యాండ్ బాల్ కోచ్ కనకయ్య, సైక్లింగ్ కోచ్ సంజీవ్, స్ఫూర్తి లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ సోమ కైలాసపతి, లయన్ ఈశ్వర్ చరణ్‌తో కలసి సత్యనారాయణ బహుమతులు, మెమొంటోస్, సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఎనర్జీ డ్రింక్, బిస్కెట్స్ ను స్ఫూర్తి లైన్స్ వారు క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాస్, సెక్రెటరీ జంగాపల్లి వెంకట నరసయ్య, కాటం శ్రీనివాస్, సుజాత, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డిలు సహకరించినందుకు కృతజ్ఞతలను సైక్లింగ్ కోచ్ సంజీవ్ తెలిపారు.

మురికి కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో, కొండపోచమ్మ ఆలయ పరిసరాల్లో మురుగు నీరు రోడ్డుపై పారుతున్నాయని సర్పంచ్ రాజిత రమేష్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు మంగళవారం విన్నవించారు. గ్రామంలో మురుగు నీటి వల్ల ప్రజలతో సమస్య అవుతుందన్నారు. దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. నాయకులు, అధికారులు అందరు కూడా ప్రజల సమస్యలపై స్పందించాలన్నారు. పారిశుధ్య గ్రామమే లక్ష్యంగా ప్రతి గ్రామ సర్పంచ్ పని చేయాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే జిల్లాకు మంచి పేరు వస్తుందన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

నవ తెలంగాణ-మిరు దొడ్డి

పేద ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించేందుకు మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ బాల నరసింహులు ప్రారంభించారు. మంగళవారం లింగుపల్లి గ్రామంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాల నరసింహులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలకు మల్లారెడ్డి హాస్పిటల్ వారు ఉచితంగా బీపీ, షుగర్‌తో పాటు ముఖాల నొప్పులు, దగ్గు, దమ్ము, జ్వరం వంటి పరీక్షలను నిర్వహించి ప్రజలకు ఉచితంగా వైద్యం చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి ఆసుపత్రి వైద్య సిబ్బందితోపాటు గ్రామ కార్యదర్శి ఉషారాణి తోపాటు ప్రజలు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి తదితరు పాల్గొన్నారు.

లక్షే మా లక్ష్యం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం అభ్యర్థి సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ నాయకులు నర్సింగరావు, నాగు ముదిరాజ్, మల్లేశం, ఉమర్ తెలిపారు. మంగళవారం సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి లక్ష ఓట్ల మెజార్టీతో అసెంబ్లీకి పంపించే విధంగా పనిచేస్తామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం తమకెంతో గర్వకారణమన్నారు. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి అట్టడుగున ఉన్న కొన్ని బీసీ కులాలకు సంక్షేమ పథకాలు అందించడం సీఎం కేసీఆర్ తోనే సాధ్యమైందన్నారు, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అఖండ విజయంతో గెలిపించి గజ్వేల్ గడ్డ కెసిఆర్ అడ్డా అని నిరూపిస్తామన్నారు. టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగు ముదిరాజ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మల్లేశం గౌడ్ కోఆప్షన్ సభ్యులు ఉమర్, వార్డు అధ్యక్షులు బాకీ స్వామి, సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బాల్ నర్స్, రజక సంఘం అధ్యక్షుడు రాజయ్య శ్రీధర్, సామల ప్రవీణ్, మంగలి కృష్ణ, స్వామి, బీఆర్ఎస్వీ నవాజ్, భానుచందర్ బాలచంద్ర, భాను, పట్టణ ప్రచార కార్యదర్శి ఎండి షరీఫ్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో పీఆర్‌టీయూ సంఘం ముందంజ

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలో పీఆర్‌టీయూ 2023 వ సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఊడెం వేమారెడ్డి, తిగుల్ల లింగం గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మంగళవారం గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు సంఘం ముందంజలో ఉంటుందని, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతితో కూడిన పిఆర్సిని రాబోయే రోజుల్లో సంఘం సాధిస్తుందన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇప్పించడంలో సంఘం ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. ఉన్నత, ప్రాథమిక పాఠశాల బూర్గుపల్లి , యు.పి.యస్. ధర్మారెడ్డి పల్లి , ప్రజ్ఞాపూర్, కొడకండ్ల, రిమ్మనగూడ, శ్రీగిరిపల్లి, అక్కరం, జాలిగామ, పిడిచెడ్, బెజుగాం, అహ్మదీపూర్, సింగాటం, కొల్గూర్ పాఠశాలలు నమోదు చేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు కనకరాములు, శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బి.పోచయ్య గౌడ్, శ్రీనివాస్ రావు, భాస్కర్, సత్యనారాయణ రెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నాగరాజు కార్యదర్శి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, వేణు చంద్రశేఖర్, ప్రదీప్ పాల్గొన్నారు.

దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

నవ తెలంగాణ-గజ్వేల్

చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , సోనియాగాంధీ, రాహుల్ గాంధీ చిత్రపటానికి గజ్వేల్ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, ఇక్బాల్, గణేష్, జమిల్ బేగ్, సత్యం గౌడ్, బాలా గౌడ్, నర్సింలు, బాలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలి

నవ తెలంగాణ-సిద్దిపేట : సానిటరీ ఇన్స్పెక్టర్‌లు పట్టణంలో ఎప్పటికప్పుడు వార్డులలో పర్యటించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు సూచించారు. మంగళవారం సాధారణ సమీక్ష సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. మొదట ఏజెండాలో పొందుపరిచిన అంశాలకు పాలకవర్గం సభ్యులు ఆమోదించారు. ఇటీవలికాలంలో అమెరికా పర్యటన ముగించుకోని వచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సును పాలకవర్గ సభ్యులు సన్మానించారు.మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన క్రీడలు

నవతెలంగాణ-నంగునూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్-14, అండర్-17 బాల బాలికల మండల స్థాయి క్రీడలు రెండో రోజు నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో కొనసాగాయి. మంగళవారం కబడ్డీ, ఖోఖో క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చదవుతో పాటు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. గెలుపు, ఓటములను సహజంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, ఫిజికల్ డైరెక్టర్ రాజమౌళి, పీఈటీలు రాజ్ కుమార్, శ్రీనివాస్, ప్రశాంతి, నరేష్, రాజు, రమేష్, ఉపాధ్యాయులు ఎల్లం పాల్గొన్నారు.

అధిక సాంద్రత ప్రత్తి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-మర్కుక్



అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేసిన పత్తి పంటల దిగుబడులు ఆశాజనకంగా వస్తాయని మెదక్ జిల్లా, నర్సాపూర్ మండలం లోని తునికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా .రవి కుమార్, డా. ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చేబర్తి మర్కుక్, నరసన్నపేట, గ్రామాలలో అధిక సాంద్రత పద్ధతిలో రైతులు సాగుచేసి పత్తి పంటలు చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, మండల వ్యవసాయాదికారి డా.టి.నాగేందర్ రెడ్డితో కలసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఈ పద్ధతిలో ఎకరానికి 25000 పైగా మొక్కలు వస్తాయని, వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వలన 20 నుంచి 30 వరకు పూత,కాయలు, పూత తొందరగా వస్తున్నాయన్నారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఎకరాకు 25-30 కేజీల యూరియా 15 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో పండిస్తున్న ప్రత్తి నాణ్యత, మెరుగ్గా ఉంటుందన్నారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుంచి 7407 మొక్కల సంఖ్య ఉండటం వలన మొక్కలు బాగా పెరగడం, పంటకాలం పెరగడం, తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వలన ఆశించిన మేరకు దిగుబడి రాదన్నారు. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్, విష్ణు వర్ధన్, రైతు గణేష్,తదితరులున్నారు.

జనగామ ఎమ్మెల్యే టికెట్ స్థానికులకే ఇవ్వాలి

మాజీ జెడ్పీటీసీ జల్లి సిద్దయ్య

నవతెలంగాణ-మద్దూరు



జనగామ ఎమ్మెల్యే టికెట్ స్థానికుడైన బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకే టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మద్దూరు మాజీ జెడ్పీటీసీ జల్లి సిద్దయ్య కోరారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1969 నుంచి పోరాటం చేశానని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అప్పటి నుంచి ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీలోనే పని చేస్తున్నానని ఆయన తెలిపారు. జనగామ ఎమ్మెల్యే టికెట్ స్థానికుడైన తనకే సీఎం కేసీఆర్ టికెట్ ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు రెండుసార్లు సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించారని ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీసీ నాయకుడైన తనకు జనగామ ఎమ్మెల్యే టికెట్ సీఎం కేసీఆర్ ఇస్తే నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి జనగామ ఎమ్మెల్యే సీటును గిఫ్ట్ గా ఇస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి చంద్రయ్య, తాజ్ మహమ్మద్,హైమద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు పిఆర్సి అమలుపై హర్షం

సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావులకు రుణపడి ఉంటాం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



కళాకారులకు పిఆర్సిని అమలు చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై సాంస్కృతిక సారధి కళాకారుడు రావురుకుల రవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లక్ష్యంగా పోరాడిన వారిలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడం కోసం నినదించారని ఉద్యమ అనంతరం 550 మంది కళాకారులను ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వం అక్కున చేర్చుకుందన్నారు. ఎనిమిది సంవత్సరాలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన తమకు పిఆర్సి అమలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. అందుకుగాను సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

హామీలను అమలు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

టీడీపీ రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు

నవతెలంగాణ-చేర్యాల



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఒగ్గురాజు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలుగుదేశం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని నిర్మాణంలోనే ఆపేశారని, ఖాళీ స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు ఇస్తామని చెప్పి ఎగనామం పెట్టిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, నోటిఫికేషన్లు ఇస్తామని ప్రశ్నపత్రాల లీకేజ్ చేసిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా చదువుకున్న యువతలను మోసం చేస్తుందని విమర్శించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని, కాలయాపన చేస్తూ వడ్డీ మీద వడ్డీ వేస్తూ రైతు నడ్డి విరుస్తుందన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని పంగనామాలు పెట్టిందన్నారు. డ్వాక్రా గ్రూపులకు రాయితీ ఇస్తామని చెప్పి మహిళా సంఘాలకు ఇప్పటివరకు ఒక్క ఆనా పైస కూడా ఇయ్యలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి.ఎక్బాల్, బి. శ్రీరాములు, రాములు, మహేష్, రవీందర్ పాల్గొన్నారు.

స్వచ్ఛ బడిని సందర్శించిన యూనిసెఫ్ బృందం

నవ తెలంగాణ-సిద్దిపేట



అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచన లమేరకు స్వచ్ఛ బడిని యూనిసెఫ్ ఇండియా బృందం సభ్యులు వెంకటేష్, రాధిక శ్రీవాస్తవ్, రాఘవ్ అరోరాలు సందర్శించినట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త ద్వారా తయారవుతున్న సేంద్రియ ఎరువు తయారీ విధానం, నిత్యం మనం ఇంట్లో వాడే వస్తువుల్లో ప్లాస్టిక్ రహితంగా ఉండేలా జీరో వేస్ట్ హెూమ్ ద్వారా వివరించటం, వ్యర్థాల నిర్వహణపై మరింత నిశితంగా డిజిటల్ తరగతి ద్వారా వివరించటం జరిగిందని తెలిపారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను, మొక్కల పెంపకం, హోమ్ కంపోస్టింగ్, దేశీయ విత్తనాలు, గోశాల, నిత్యం ఏదో ఒక శుభకార్యాలలో ప్లాస్టిక్ పేపర్‌లు, గ్లాస్‌లకు ప్రత్యామ్నయంగా స్టీల్ బ్యాంక్ వాడకంపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దీప్తి నాగరాజు , మున్సిపల్ అధికారులు మల్లికార్జున్, వనిత , మాధవి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ అనుచరులకే దళితబంధు

నవతెలంగాణ-కంగ్టి

అర్హులను కాదని.. తమ గ్రామ సర్పంచ్ కేవలం తన అను చరులకే దళితబంధు పథకాన్ని వర్తింపజేశారని ఆరోపిస్తూ తెగుల్‌వాడి గ్రామ మహిళలు మంగళవారం రోడ్డెక్కారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గ్రామ సభ నిర్వహించి ఆర్థికంగా వెనకబడిన వారికి దళితబందు కేటాయించాలని నినాదాలు చేశారు. వివక్ష చూపకుండా నిస్వార్థంగా అర్హులైన వారికే ఇవ్వాలని ఎమ్మెల్యే చెప్పినప్పటికీ.. గ్రామ నాయకులు, సర్పంచ్‌లు ఇష్టం వచ్చిన వారికే లబ్ది చేస్తున్నారన్నారు. అన్నదమ్ముల మధ్యగొడవలు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకుని.. గ్రామసభ నిర్వహించి అర్హులకే దళితబంధు ఇవ్వాలని కోరారు.

దొంగతనం కేసులో వ్యక్తికి 6 నెలల జైలుశిక్ష

ఐదు వేలు జరిమానా

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివ్వంపేట గ్రామానికి చెందిన శివయ్యగారి ప్రదీప్‌రెడ్డి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి బోరు మోటారు స్టార్టర్, డ్రిప్పు పైపులను ధ్వంసం చేసిన వ్యక్తికి 6నెలల జైలుశిక్షతోపాటు రూ.5వేల జరిమానాను న్యాయస్థానం విధించింది. 2014లో ఘటన జరగ్గా.. అప్పటి ఎస్సై లోకేష్ సీఆర్ నెం.70/2014 యూ/ఎస్430.427 ఆర్/డబ్ల్యూ34 ఐపీసీ కింది కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం జోగిపేట మెజిస్ట్రేట్ ట్రయల్ నిర్వహించి.. నేరస్తుడు చిట్టెపు శ్రీకాంత్ రెడ్డికి ఆరు నెలల జైలు శిక్షతో ఐదువేల రూపాయల జరిమానా విధించారని పుల్కల్ ఎస్సై పి విజయ్ కుమార్ తెలిపారు

నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

నవతెలంగాణ-హత్నూర

ప్రజల మద్దతుతో నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని హత్నూర మాజీ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని భీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి.. అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తుందన్నారు. బీఆర్ఎస్ స్వార్థ పూరిత ప్రకటనలను చూసి మోసపోవద్దని, వారి అవినీతి కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.

14వ రోజుకు చేరిన సెకండ్ ఏఎన్ఎంల సమ్మె

నవతెలంగాణ-సంగారెడ్డి

ఏఐటీయూసీ నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమ్మె మంగళవారానికి 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదన్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగాలు ఉండవని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం.. నేటికీ కాంట్రాక్ట్ ఉద్యోగాలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఏఎన్ఎంలతో ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింప చేసే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో అంజమ్మ, శాంత, కమల, శివలక్ష్మి, శివరంజని,నీలా, రాములమ్మ, చంద్రకళ, మంజుల, కొంటన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జిఎంఆర్ వెంటే నల్తూరు ముదిరాజులు

నవతెలంగాణ-జిన్నారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా నల్తూరు సర్పంచ్ జనార్దన్ ఆధ్వర్యంలో స్థానిక ముదిరాజులు గ్రామంలో మంగళవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తమ మద్ద తును తెలియజేస్తూ తీర్మానించారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు మద్దతును ప్రకటిస్తూ మూడోసారిభారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

తాండాలకు రోడువేయాలని నిరసన

నవతెలంగాణ-కంగ్టి

సిర్గాపూర్ మండలంలోని చందర్‌నాయక్‌తాండా, సుర్యానాయక్ తాండాలకు వెంటనే రోడ్డు వేయాలని ఎల్పీహెచ్‌ఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంట్ ప్రకాశ్ రాథోడ్ ఆద్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రాథోడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతీతాండాలో రోడ్లన్ని పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా నడిచే పరిస్థితి లేదన్నారు. వర్షం పడితే పిల్లలు పాఠశాలకు సైతం వెళ్లలేని దుస్థితి నెలకొన్నదన్నారు. తాండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నామని బీఆర్ఎస ప్రభుత్వం గొప్పలు చెబుతున్నప్పటికీ.. తాండాల్లో సమస్యలు ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. వెంటనే తాండాలకు రోడ్లువేయాలని.. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు సురేశ్ నాయక్,రాథోడ్ వినోద్, రవి, శ్రీనివాస్, తాండావాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు..

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఆటపాటలతో పాటు ఉపన్యాస పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి తెలుగు భాష గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సఫియా సుల్తానా, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

రోడ్డు మధ్యలో చెట్టు

- ప్రమాదాలు జరిగినా పట్టించుకోని అధికారులు
- వెంటనే అక్కడినుంచి తొలగించాలని కానీవాసుల విజ్ఞప్తి




నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లోని రామచంద్రారెడ్డి కాలనీలో రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న చెట్లతో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనాలు ధ్వంసమై గాయాలపాయలైన ఘటనలూ అనేకం ఉన్నాయి. కొందరు తమ స్వలాభం కోసం ఆ చెట్టును అలాగే ఉంచాలని.. ఆ ప్రాంతంలో ఇంటి ముందు షెడ్డు నిర్మాణం చేపట్టి ఆక్రమించాలని చూస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను సాకుగా చూపు తూ ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించవద్దని వారు అడ్డుకుంటున్నారు. ప్రభుత్వ రూల్స్ ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి కానీ ప్రమాదకరంగా ఉండ కూడదని కాలనీవాసులు కోరుతున్నప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు చెట్టును మధ్యలో అలానే వదిలేసి ఇరువైపులా సీసీరోడ్డు నిర్మాణం చేపడుతు న్నారు. ఇప్పటికే పలు ప్రమాదాలు జలిగి ప్రజలు గాయాల పాలయినప్పటికీ అలానే చెట్టును ఉంచడం వెనుక మతలబు ఏమిటి అని.. పలుకుబడి ఉన్నవారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుకుబడి ఉన్న వారి దగ్గర ఒక రకంగా మామూలు ప్రజానికం దగ్గర మరో రకంగా అధికారులు వ్యవహరించడం పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒత్తిళ్లకు తలొగ్గకుండా వెంటనే ప్రమాదకరంగా ఉన్నటువంటి ఆ చెట్టును తొలగించి అక్కడ రాకపోకలు సాగించే వారికి ఎటు వంటి ఇబ్బం దులు తలెత్తకుండా చూడాలని అధికా రుల ను స్థాని కులు కోరుతున్నారు. లేనియెడల పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని వాపోతు న్నారు. చెట్లను అనవసరంగా కొట్టేయడం తప్పు కానీ ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో ఉండి పలుమార్లు ఆ ప్రాంతంలో ఆక్సిడెంట్లు గాయాల పాలు అవుతున్నప్పటికీ అలానే ఉంచితే ఇంకా మరిన్ని ప్రమాదాలు జరుగు తాయో అని స్థానిక ప్రజ లు భయాందోళనకు లోనవుతున్నారు. అవసరమైతే ఒక చెట్టుని తీసి కాలనీలో మరెన్నో చెట్ల మొక్కలను నా టుతామని ఎలాగైనా ఆ చెట్టును తొలగించి తమ ప్రాణాలు కాపాడాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

ప్రతీ దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని 'దళిత బంధు సాధన సమితి' కన్వీనర్ పోలీస్ రామచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఐబి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి.. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు గడిచినా దళితుల బతుకులు మారలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరితో దళితులు వెనుక బాటుకు గురి అవుతున్నారన్నారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి.. సీఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇల్లు, నిరుద్యోగ భృతి, ఇంటికి ఒక ఉద్యోగం లాంటి అనేక హామిలిచ్చి.. నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అర్హులైన ప్రతీ దళితుడికి దళితబంధు బేషరతుగా ఇవ్వాలన్నారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారన్నారు.కార్యక్రమంలోసురేష్, రమేష్, పూర్ణచం ద్రరావు, చెంద్రయ్య, నరేష్, సాయిలు, ఉదయరాజు, రాజు, ఎల్లయ్య వినయ్, భాస్కర్, వినోద, శామమ్మ, చంద్రమ్మ, శంకరమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.



మీసేవా సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హత్నూర

మీ సేవా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళవారం హత్నూర తహశీల్దార్ సంధ్యారాణికి మీసేవా నిర్వాహకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2010లో మీసేవ కేంద్రానికి చాలా సర్వీసులు ఉన్నప్పటికీ ఇప్పుడు మాత్రం కొన్ని సర్వీస్ లను తొలగించడం దారుణమన్నారు. 2010లో ఉన్న పూర్తి సర్వీసులను కొనసాగించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీసేవా కేంద్రంలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరి కుటుంబానికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం చెల్లించే ఏఎంసి ఫీజును రద్దు చేయాలని.. స్టేషనరీ పేపర్స్‌ను ఉచితంగా పంపించాలన్నారు. మీసేవా కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని.. ఉచిత విద్యుత్తు ఇంటర్నెట్ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సాయికుమార్, రాము, రాజి,చంద్రమోహన్, సతీష్, నాగ ప్రభు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల 'ఛలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



రాష్ట్రంలో పద్మశాలీల రాజకీయ అస్తిత్వం కోసం సెప్టెంబర్ 3న (ఆదివారం) నిర్వహించతలపెట్టిన 'ఛలో హైదరాబాద్' భారీ బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేశం విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జహీరాబాద్ పట్టణ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకట హర హర కిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుండరీకం, సంగారెడ్డి జిల్లా మరియు జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ సోమ చంద్రశేఖర్, జహీరాబాద్ పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాములు నేత, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు దండి విట్టల్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజశేష్, కోశాధికారి పండాల్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



మృతురాలు సుజాత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-హత్నూర

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుజాత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సీఆర్పీ యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన హత్నూర ఎంఈఓ ఆఫీస్ ఎదుట రెండు నిమిషాల పాటు మంగళవారం నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా చిల్పిచేడ్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సుజాత దంపతులు.. నర్సాపూర్ షుగర్ ఫ్యాక్టరీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ రాజు, కేజీబీవీ ఎస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, సంగీతాంజలి, సునీత పాల్గొన్నారు.



పీఏసీఎస్ డైరెక్టర్‌గా భారతమ్మ నామినేషన్

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, వావిలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ఉపఎన్నికలకు గడ్డపోతారానికి చెందిన భారతమ్మ మంగళవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను వావిలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శేరిగారి శంకర్ రెడ్డి, గడ్డపోతారం సర్పంచ్ ప్రకాష్ చారి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బాలసుబ్రమణ్యరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

శ్రీ పూర్ణానంద స్వామీజీ సేవాదళ్ అధ్యక్షులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్యరెడ్డిని బొల్లారం మున్సిపల్ మహిళా సేవా సమితి సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సేవాసమితికి ఎల్లపుడు అండగా ఉంటామని వారికి హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సేవాస మితి అధ్యక్షులు దుర్గావతి దేవి,ఉపాధ్యక్షులు ప్రేమాశీల, సభ్యులు ఆశ, మధు, రాజేశ్వరి, సంగీత, సుమిత్ర,ఫులేరి, ఆర్తి,ఆవుల నవీన్ రెడ్డి, దీనానాథ్ భగత్ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ పాఠశాలలో ఓనం ఉత్సవాలు



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని నవ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మంగళవారం ఓనం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత మాట్లాడుతూ నవభారత్ పాఠశాలలో వినుతమైన పద్ధతులలో గత 20 సంవత్సరాలుగా ఓనం ఉత్సవాలను జరుపుకోవడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోమటి స్వర్ణలత, బొలిశెట్టి శివయ్య ,పాఠశాల డైరెక్టర్లు గంగరవేని రాజు , వేల్పుల శ్రీనివాస్ , ప్రిన్సిపల్ నితీష్ కుమార్ , సెయింట్ జోసెఫ్ పాస్టర్ విజయ రెడ్డి , స్కూల్ ఇన్చార్జి జయ , పోషకులు దేవేందర్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ లో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మంగళవారం కార్యక్రమం లో భాగంగా ప్రధాన అతిథిగా డాక్టర్ లలిత వాణి విశ్రాంత ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాష విశిష్టత,గిడుగు రామ్మూర్తి, కృషి పద్యం, గద్యం, వచన ప్రక్రియ,తెలుగు భాష వైభవం వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచార్య పి. వి.ఉమాశశి తెలుగు ప్రాముఖ్యత,విశిష్టత ఈనాటి రోజులలో తెలుగు వాడకం గురించిన విషయాలు ప్రస్తావించారు.అంతేకాకుండా విద్యార్థినులకు జామ్ పోటీలు , పాటలు , స్పీచ్, డాన్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్. జి అనిత,సి. హెచ్. ఉమారాణి, దేవదాస్,కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ- గజ్వేల్



కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాల్లో గజ్వేల్‌లో ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పేదల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఐదు వేల మందికి ఇల్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి ఒక్కటీ ఇవ్వలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పేదలను మోసం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలను 9 సంవత్సరాలపాటు మోసం చేశారన్నారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు పోరాటం సాగిస్తామన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వసతులపై ఆరా తీసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

9న జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి



నవ తెలంగాణ- గజ్వేల్

సెప్టెంబర్ 9న గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహించనున్న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని అదనపు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్, మండల సేవాధికార సంస్థ చైర్మన్ బి.ప్రయాంక పేర్కొన్నారు. రాజీపడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర సమన్యాయం కోసం లోక్ అదాలత్ చక్కని వేదిక అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబంది మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహా చారి కోర్ట్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా బుచ్చి రాములు



నవతెలంగాణ-చేర్యాల

గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు మంగళవారం చేర్యాల పట్టణ శివారులోని రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో నిర్వహించారు. సహకార సంఘం అధ్యక్షుడిగా అంబాల బుచ్చి రాములు, ఉపాధ్యక్షులుగా బుడిగె వెంకటేష్, కార్యదర్శిగా చెక్కిల్ల కనకయ్య, కోశాధికారిగా గుడాల రాజు, డైరెక్టర్లుగా బొంగోని భాస్కర్, అంబటి భూలక్ష్మి, పచ్చిమడ్ల పద్మ, అంబాల నాగేశ్వర్, పచ్చిమడ్ల వెంకటయ్య ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు

నవతెలంగాణ కొండపాక

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు లింగారావు అన్నారు. మంగళవారం మండలంలోని దుద్దెడ, బందారంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి పోయారని అన్నారు. కార్యకర్తలు అంతా పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు.దుద్దెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పంజాల అఖిల్ యాదవ్ , ఉపాధ్యక్షులుగా గాజులపాటి మధు, యూత్ అధ్యక్షులుగా బుడాల రాజు, గౌరవ అధ్యక్షుడు శంభయ్యలతో కమిటీ ఏర్పడింది. అలాగే బందారం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గంగుల వెంకటేశం,ఉపాధ్యక్షులుగా బట్ట రాజు , ఎస్సీ సెల్ అధ్యక్షులుగా స్వామి లతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలుడు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

పాఠశాల విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ల బహుకరణ



నవతెలంగాణ కొండపాక

కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం వాటర్ ఫిల్టర్లను బహుకరించారు. విద్యార్థులు శుద్ధ నీటిని తాగడం కోసం 1991 - 92 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి విద్యార్థులు పాఠశాలలకు అందజేశారు.

పులిగుట్ట తండాలో పులి సంచారం







నవతెలంగాణ-చేగుంట

చేగుంట ఉమ్మడి మండలం పోతాన్పల్లి సమీపంలో వ్యవసాయ పొలాల వద్ద పులి సంచారంతో రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పోతాన్పల్లి గ్రామ శివారులో మాచినపల్లి వెళ్లే రహదారిలో గల పులి గుట్ట తండా సమీపంలోని వ్యవసాయ పొలాల వద్ద చిరుత పులి సంచరించినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన గుడి కందుల లలిత కు చెందిన వ్యవసాయ పొలాన్ని అరికాళ్ళ కరుణాకర్ కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేస్తున్నాడు. కరుణాకర్ సొంత మామకు వడ్డేపల్లి కి చెందిన సత్తయ్య పొలము వద్ద గడ్డి కోస్తున్న సమయంలో సమీపంలోని కారింగల శేఖర్ రెడ్డి వ్యవసాయ పొలం నుంచి ఊర కుక్కలను చిరుత పులి తరుముకుంట రావడాని వడ్డేపల్లి సత్తయ్య గమనించి ప్రాణం పోయినంతగా అయిందని, తాను పరిగెడితే చిరుత వెంబడిస్తుందని అక్కడే నిలబడి పెద్దపెద్ద అరుపులు వేయడంతో చిరుత అక్కడినుండి వెళ్లిపోయినట్లు సత్తయ్య తెలిపారు. ఇట్టి విషయమై గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా స్థానిక సర్పంచ్ కారింగుల సంతోష సిద్ధి రెడ్డి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చిరంజీవికి సమాచారం ఇవ్వగా వ్యవసాయ పొలంలో చిరుత అడుగులను గుర్తించినట్లు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లే రైతులు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త గా ఉండాలని, రైతులకు ఫారెస్ట్ అధికారులు సూచించారు. పులి సంచరిస్తున్న సమాచారంతో రైతుల వ్యవసాయ పొలాల వద్ద ఉన్న పశువులను, మేకలను ఇంటి వద్దకు తీసుకువచ్చారు. గత రెండు రోజుల క్రితం చెట్ల తిమ్మాయపల్లి పులిగుట్ట తండాలో వ్యవసాయ పొలము వద్ద కట్టివేసిన లేక దూడను చిరుత దాడి చేసి హతమార్చినట్లు పులిని బంధించేందుకు ఉన్నతాధికారితో మాట్లాడి బోండ్లను ఏర్పాటు చేస్తామని, చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు ప్రజలను కోరారు. చిరుత సంచరిస్తుందని సమాచారంతో చెట్ల తిమ్మాయపల్లి, పోతాన్పల్లి, నడిమి తండా రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఆఫీసులో పనిచేసే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రెగ్యులరైజ్ చేయాలని కార్మికులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యదవరెడ్డి ని కోరారు. మంగళవారం గజ్వేల్ ఎమ్మెల్సీ నివాసంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఎన్నో ఏళ్లుగా కార్యాలయంలో పనిచేస్తున్నామన్నారు. బిల్ కలెక్టర్లుగా, జవాన్లుగా, ఎలక్ట్రీషన్, వాటర్ మెన్, అటెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న తమకు కనీస ఉద్యోగ భద్రత కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డిని కోరారు. మా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే మా కార్మికుల యూనియన్ తీసుకునే నిర్ణయానికి మేము సైతం కలిసిపోయేందుకు తయారయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి స్పందిస్తూ తమ సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ సిబ్బంది భవాని ప్రసాద్, పాషా, యూనిస్ ఖాన్, మధు, నవీన్, వినోద, ఉమా, అక్బర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మూడోసారి సీఎం కావాలి

ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



నవ తెలంగాణ కొండపాక

కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నదే ప్రజల ఆకాంక్ష అని ఎంపీటీసీల పురం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. మంగళవారం కేసీఆర్ మూడవసారి గజ్వేల్ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఆధ్వర్యంలో కుకునూరు పల్లి మండల కేంద్రం కోల ఆంజనేయులు గార్డెన్ నుంచి కొండపోచమ్మ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కొండపోచమ్మ ఆలయం వద్ద ముడుపు కట్టి కెసిఆర్ భారీ మెజారిటీతో గెలవాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా దేవి రవీందర్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మూడోసారి పోటీ చేయడం నియోజకవర్గ ప్రజల యొక్క అదృష్టంగా భావిస్తామన్నారు. కెసిఆర్ గెలిచిన తర్వాత గజ్వేల్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా మంత్రి తన్నీరు హరీష్ రావు సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకెళ్లి దేశానికి ఆదర్శంగా నిలిచింది అన్నారు. ఎన్నో ఏళ్ల కల కుకునూరు పల్లి ని మండలం చేయాలని అడిగిన వెంటనే కుకురుపల్లి మండల ఏర్పాటు చేసి పాలన సౌలభ్యాన్ని కల్పించారన్నారు. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే రైతు రాజ్యంగా నిలవాలంటే అది కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్రసభ్యురాలు కోల సద్గుణ రవీందర్, సర్పంచులు కిరణ్ కుమార్ చారి, కోల శ్రీనివాస్, దశరథం, ఎల్లాయిగూడ సర్పంచ్ రాములు, పిటి వెంకటాపూర్ సర్పంచ్ కనకయ్య, కొండ పోచమ్మ డైరెక్టర్ లక్ష్మణ్ రాజు, ఆత్మకంటి డైరెక్టర్ పాల శంకర్, మాజీ ఎంపీటీసీ మహేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, తూము శ్రీకాంత్ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని మద్దూరు లద్నూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సౌమ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్దూరు లద్నూర్ గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని డాక్టర్లను సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం రికార్డులను పరిశీలించినట్లు ఆమె తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని మండల వ్యాప్తంగా గ్రామాల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గ్రామాల ప్రజలకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు రజిత స్టువర్డ్ సన్ పాల్గొన్నారు

క్రీడలు జీవితంలో భాగమవ్వాలి



నవతెలంగాణ కొండపాక

క్రీడలు నిజజీవితంలో భాగమవ్వాలని సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాల సాయిరాం అన్నారు. సిద్దిపేట జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండపాక లోని వేద ఇంటర్నేషనల్ స్కూల్ మైదానంలో మంగళవారం హాకీ పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కొత్త సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. విద్యార్థులు ఫోన్లకు దూరంగా ఉండాలని క్రీడలతో ప్రశాంతత ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. క్రీడల్లో జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడం కోసం సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావు సహకారంతో అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు. జాతీయ క్రీడ అయిన హాకీని అందరు ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామ గ్రామానికి చేరుకోవాలన్నారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు ఒక గంట సేపు ఆడుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పోటీల్లో బాలుర విభాగంలో దౌల్తాబాద్ రెసిడెన్షియల్ స్కూలు విద్యార్థులకు ప్రథమ, సిద్దిపేట విద్యార్థుల జట్టుకు ద్వితీయ, బాలికల విభాగంలో మొదటి స్థానం వేద ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు, ద్వితీయ స్థానం మర్పడగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు లభించింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట సతీష్, సంయుక్త కార్యదర్శి దేవదాస్ , వేణు, నవీన్ ,వ్యాయామ ఉపాధ్యాయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని నాయకం నగర్ లోని ఎల్లమ్మ దేవాలయంలో శ్రావణమాసం మంగళవారం సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. పారాయణం చదివారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు స్వీకరించారు.

లచ్చపేటలో ఆత్మగౌరవ యాత్ర



నవ తెలంగాణ- దుబ్బాక

కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చేపట్టిన దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర 102 వ రోజైన మంగళవా రం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు ఒకటేనని,ప్రజల పక్షాన ఉండి నిలబడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్,కొంగరి రవి,ఏసురెడ్డి, శ్రీరామ్ నరేందర్, ఆకుల భారత్,శ్రవణ్ కుమార్ గౌడ్, వినయ్ కుమార్, బాస మధు,చంద్రం పలువురుపాల్గొన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక మరింత అభివృద్ధి



నవ తెలంగాణ మిరు దొడ్డి

మెదక్ ఎంపీ సిద్దిపేట జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని టిఆర్ఎస్ జిల్లా నంట బాపురెడ్డి సిద్ది భూపతి గౌడ్ లు అన్నారు ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ చొరవతో ప్రతి ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దివంగత నేత రామలింగారెడ్డి మృతి చెందిన తర్వాత దుబ్బాక ను మరింత అభివృద్ధిలో తీర్చిదిద్దినది మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి నీ. అధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ చొరవతో గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి సంక్షే మ పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు ఉన్నపుడు గ్రామానికి ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా సక్రమంగా పేద ప్రజలకు అందలేదని అన్నారు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి మరియు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు



నవతెలంగాణ-మద్దూరు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఏఎస్ఐ జిల్లా జగదీష్ అన్నారు ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులకు ఎవరు ఏటీఎం కార్డు పిన్ నెంబర్ కానీ ఇవ్వకూడదని ఆయన తెలిపారు.అదే విధంగా యువత పెడదారి పట్టకుండా ఉండేందుకు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు.బాల్యవివాహాలు చేసిన,లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేందర్,రవి,క్రాంతి,తదితరులు ఉన్నారు

కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీలేదు

నవ తెలంగాణ మిరు దొడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ప్రజలకు చేసింది ఏమీ లేదని మిరుతోటి వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు ఈ సందర్భంగా ఆయన మిరుదొడ్డిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని మంత్రి హరీష్ రావు విమర్శించే స్థాయి కాదని అన్నారు రెడ్డి మంత్రి హరీష్ రావును విమర్శించే స్థాయి కాదని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నది కనబడతలేదని ప్రశ్నించారు ముఖ్యమంత్రి కేసీఆర్ బిజెపి కాంగ్రెస్ పార్టీలు వేరైనా ప్రతి ఒక్కరికి సమానంగా ప్రభుత్వ సంక్షేపతకాలు అందిస్తున్నారని అన్నారు పేద బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.

సమీకృత కార్యాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ కొండపాక

కొండపాకలో నిర్మిస్తున్న సమీకృత కార్యాలయ భవన సముదాయ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మంగళవారం పరిశీలించారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావడంతో మిగతా చిన్న చిన్న పనులు అన్నింటిని తొందరగా పూర్తి చేయాలని, మరో పది పదిహేను రోజుల్లో ప్రారంభానికి సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ రాగల దుర్గయ్య పలువురు అధికారులు నాయకులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శి కి సన్మానం

నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయడంతో చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కార్యదర్శి రాగుల రాంబాబు కు పంచాయతీ పాలకవర్గం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండపాక బిక్షపతి, ఎంపీటీసీ శివశంకర్, వార్డు సభ్యులు బొందుగుల లావణ్య, బొందుగుల కవిత కృష్ణమూర్తి, పొన్నబోయిన కరుణాకర్, పైస శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలు

నవతెలంగాణ కొండపాక

కుకునూరుపల్లిలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం తో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతవెంకటేశ్వర స్వామికళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో పలు గ్రామాలకు ప్రజలు పాల్గొని పూజలు చేశారు.

షాద్‌నగర్‌లో రెండో విడత గొర్రెల పంపిణీ



నవ తెలంగాణ వట్ పల్లి

గొల్ల కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందిందుకే కెసిఆర్ ప్రభుత్వం రెండో విడతలో భాగంగా గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేసిందని ప్రభుత్వము పంపిణీ చేసిన గొర్రెలతో ఆర్థికంగా అభివృద్ధిని నిలదొక్కుకోవాలని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నర్సింలు తెలిపారు. మంగళవారం మండలంలోని షాదనగర్ గ్రామంలో డాక్టర్ పాండ్యన్ వెటర్నరీ సర్జన్ తో కలిసి ఎంపిటిసిల.ఫో రం అధ్యక్షుడు నరసింహులు రెండో విడత గొర్రెల పంపిణీని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి 12 యూనిట్లు యూనిట్కు 30 చొప్పున మొత్తము 360 గొర్రెలను పంపిణీ చేశారు. లబ్ధిదారులు వాటితో అభివృద్ధి చెందినప్పుడే కెసిఆర్ కల మీతో నిజమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధు. కోపరేట్ సొసైటీ ప్రెసిడెంట్ శంకర్. వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ మోహన్ రెడ్డి. గ్రామపంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లుగా పేర్లు నమోదు చేయించాలి



నవతెలంగాణ వట్ పల్లి

మండలంలోని ఆయా గ్రామాలలో పల్లె పల్లెకు ఓటరు నమోదును పూర్తిచేయాలని, ఓటు నమోదు కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని, 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు నమోదు చేయించ బాధ్యతగా ప్రతి ఒక్కరు పని చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, మేడికుంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రిటైర్మెంట్ ఉపాధ్యాయులు ఖర్చూర్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఓటర్ నమోదుపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వట్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబరావ్. వట్టిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. గోపాల్ రెడ్డి. సురేష్. పాలడుగు సర్పంచ్ విజయ్. గుండె రావు. అశోక్ గౌడ్. బసంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా మున్నూరుకాపు నాయకుల అరెస్ట్



నవతెలంగాణ-కోహెడ

మున్నూరుకాపులకు మున్నురు సంఘం కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ తలపెట్టిన ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళకుండా మండల మున్నూరుకాపు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 23 శాతం ఉన్న మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, మున్నూరుకాపుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి తలపెట్టిన ప్రగతి భవన్ ముట్టడిని అడ్డుకోవడం సరైన చర్య కాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం మున్నూరుకాపు కులస్థులను ఆదుకోవాలని ఆయన కోరారు. అరెస్ట్ అయిన వారిలో కోహెడ మండల కన్వీనర్ పూల బాలయ్య కొండేటి నగేష్, కొనవేని రవి, శ్రీనువాస్, బాబు ఉన్నారు.

యూనిసెఫ్ బృందం ఫ్రీ విజిట్

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని ఎర్రవల్లి, మర్కుక్ గ్రామాలను సెప్టెంబర్ 12న 40 దేశాల యూనిసెఫ్ ప్రతినిధులు బృందం పర్యటిస్తున్న నేపథ్యంలో మంగళవారం యూనిసెఫ్ భాగస్వామ్య నిపుణురాలు రాధిక, యూనిసెఫ్ భాగస్వామ్య అధికారి రాఘవ, యూనిసెఫ్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ వెంకటేష్, బృందం సభ్యులు ఫ్రీ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాలలో గతంలో మంచి నీటి సరఫరా ఎలా ఉండేది, ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మంచి నీటి సరఫరా లేలా ఉంది, నీటి ఎలా వాడుతున్నారు అనే అంశాలను గ్రామస్థులను,మర్కుక్ అంగన్‌వాడీల పాఠశాల విద్యార్థులకను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో పరి సరాల పరిశుభ్రత, తడి చెత్త,పోడి చేత్త చేకరణ ఎలా చేస్తున్నారు,పల్లే ప్రకృతి వనాల,నర్సరీల నిర్వహణ, అనే అంశాల పై సమగ్రంగా, క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ , ఎర్రవల్లి మ సర్పంచ్ లు అచ్చంగారి భాస్కర్, మొండిభాగ్య భిక్షపతి, ఎస్బిఎం డిపిఎం చెన్నారెడ్డి,ఆర్ డబ్ల్యూ ఎస్సీ శ్రీనివాస్ చారి,ఈఈలు రాజయ్య,గిరిధర్,డీఈ సుమలత, ఏఈ తిర్మల్ రెడ్డి, ఈసి,యూనిసెఫ్ కరీంనగర్, సిద్దిపేట సభ్యులు, ఎంపీడీవో ప్రవీణ్,ఎంపీవో రాజలింగం, పంచాయతీ కార్యదర్శులు విద్యా వికాస్ రెడ్డి, మౌన,తదితరులున్నారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి



నవతెలంగాణ-మర్కుక్

చేపల వేటకు వెళ్లిన వ్యక్తిన మృతి చెందదిన సంఘటన మండలంలోని పాములపర్తి గ్రామం మంగళవారం చోటు చేసుకుంది. మర్కుక్ ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం... మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిని కిష్టయ్య(53) సోమవారం ఉదయం మర్కుక్,పాములపర్తి శివారులో గల పెద్ద చెరువులోకి చేపల వేటకు వెళ్ళాడు.రాత్రి వరకు ఇంటికి రాకపోవడం వెతికిన సాగారు. మంగళవారం మర్కుక్,పాములపర్తి శివారులో గల పెద్ద చెరువులో శవమై తెలాడు. అటుగా వెళ్తున్న స్థానికుకు చూసి కుటుంబ సభ్యులు సమాచారం అందజేశారు. దీంతో స్థానికుల సహాయంతో శవాన్ని బయటకు తీసారు.సంఘటన స్థలానికి మర్కుక్ ఎస్ఐ శంకర్ చేరుకుని శవాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మర్కుక్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పెద్ద బోయిని కిష్టయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీపీ తాండ పాండుగౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.